


# ప్రజాప్రశ్న

తెలుగు దినపత్రిక




సంపుటి: 4 సంచిక: 301, పేజీలు - 08

బుధవారం, మార్చి 19, 2025 వెల: 5 రూ/.

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

### అత్యంత కాలుష్య
## నగరంగా ఢిల్లీ



2లో..

### తప్పుదోవ పట్టించినందుకు
## రూ.కోటి కట్టండి

- హైకోర్టు సంచలన తీర్పు



2లో..

## సునీతా విలియమ్స్‌కు ప్రధాని మోదీ లేఖ



2లో..



### కులగణనను వ్యతిరేకిస్తే
## బీసీల హక్కులకు అడ్డుపడినట్టే

- బీసీ సంఘాల నేతలతో సీఎం రేవంత్ రెడ్డి



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** కులసర్వే ద్వారా సామాజిక న్యాయానికి బలమైన పునాదులు వేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం సంకల్పించిందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. విద్యా, ఉద్యోగ, స్థానిక సంస్థల్లో వెనుకబడిన తరగతులకు 42శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ శాసనసభలో బిల్లుకు ఆమోదం తెలిపిన నేపథ్యంలో బీసీ సంఘాల నేతలు, ప్రముఖులు ఆయనను కలిసి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ ఈ అభినందనలు తనకు కాకుండా, రాహుల్ గాంధీ గారికే చెందాలని పేర్కొన్నారు. భారత్ జోడో యాత్రలో రాహుల్ గాంధీ అధికారంలోకి వచ్చిన రాష్ట్రాల్లో కులగణన నిర్వహిస్తామని స్పష్టంగా చెప్పారని, ఆ మాటకు నిలబడి తెలంగాణలో కులసర్వే చేపట్టామని వివరించారు.

#### కులసర్వే ఎందుకంటే?

రాష్ట్రంలో 50 శాతానికి పైగా రిజర్వేషన్లు పెంచాలంటే ముందుగా బీసీ జనాభా గణాంకాలు ఖచ్చితంగా తేలాలి. వాటిని చట్టబద్ధత కల్పించాల్సిన అవసరం ఉంది. అందుకే తెలంగాణ ప్రభుత్వం పారదర్శకంగా కులసర్వే నిర్వహించింది. మొదటి విడతలో పాల్గొనని వారికి రెండో విడతలో అవకాశం కల్పించడం ద్వారా సమగ్ర గణాంకాలు అందించేందుకు ప్రయత్నించామని సీఎం పేర్కొన్నారు.

#### సామాజిక న్యాయానికి బలమైన అడుగు..

ఫిబ్రవరి 4న జరిగిన అసెంబ్లీ సమావేశానికి ప్రత్యేకత ఉంది. అందుకే ఈ రోజును సోషల్ జస్టిస్ డేగా ప్రకటించామని సీఎం రేవంత్ రెడ్డి వివరించారు. కులసర్వే పూర్తయ్యాక మంత్రివర్గ ఉపసంఘాన్ని ఏర్పాటు చేసి, టైమ్ ఫ్రేమ్ లో డెడికేటెడ్ కమిషన్ ద్వారా నివేదిక సిద్ధం చేశామని తెలిపారు. దేశంలో ఏ రాష్ట్రం కుల గణన చేపట్టాలన్నా, తెలంగాణ ఆదర్శంగా నిలవాలనేదే ప్రభుత్వ ఉద్దేశమని స్పష్టం

2లో..

### ఆధార్‌కు ఓటర్
## కార్డు అనుసంధానం

- అక్రమాలకు చెక్ పెట్టే దిశగా ఈసీ



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** భారత ఎన్నికల సంఘం కీలక నిర్ణయం తీసుకుంటోంది. ఓటరు కార్డును ఆధార్‌తో అనుసంధానం చేయాలని నిర్ణయించుకుంది. ఈ అనుసంధానంపై న్యూఢిల్లీలో జరిగిన చర్చలో కేంద్ర ఎన్నికల సంఘం ఉన్నతాధికారులు, కేంద్ర హెూం శాఖ ఉన్నతాధికారుల ఉన్నత స్థాయి సమావేశం జరిగింది. ఎలా అనుసంధానం చేయాలన్న అంశంపై సాంకేతిక నిపుణులతో సంప్రదింపులు చేపడతామని ఈసీ తెలిపింది. ఆర్టికల్ 326, ప్రజా ప్రతినిధులు

2లో..

### దేశంలో 45 శాతం
## ఎమ్మెల్యేలపై క్రిమినల్ కేసులు

- అగ్రస్థానంలో ఏపీ, రెండో స్థానంలో తెలంగాణ



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి మొదటి ర్యాంక్, తెలంగాణకు రెండవ ర్యాంక్ చెప్పుకోవడానికి బాగానే ఉన్న అసలు ఏ విషయంలో ఈ ర్యాంకులు వచ్చాయో తెలిస్తే మాత్రం ప్రజలు, నాయకులు ఖచ్చితంగా సిగ్గుపడాలి. అసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫార్మ్

2లో..



### ఎస్సీ వర్గీకరణకు
## తెలంగాణ అసెంబ్లీ ఆమోదం

- రిజర్వేషన్లు పెంచుతామని సీఎం రేవంత్ హామీ

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** ఎస్సీ వర్గీకరణ బిల్లుకు తెలంగాణ అసెంబ్లీ ఆమోదం తెలిపింది. దామోదర రాజనర్సింహ ప్రవేశ పెట్టిన ఈ ఈ బిల్లు అసెంబ్లీలో ఏకగ్రీవంగా ఆమోదం పొందింది. దశాబ్దాలుగా జరుగుతున్న ఎస్సీ వర్గీకరణ పోరాటానికి గొప్ప విజయం లభించిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదం పొందిన సందర్భంగా రేవంత్ అసెంబ్లీలో మాట్లాడారు. స్వాతంత్రం వచ్చినప్పటినుంచి కాంగ్రెస్ పార్టీ దళితులకు అండగా ఉంటోందన్నారు. దశాబ్ధాలుగా ఎస్సీ వర్గీకరణ కోసం పోరాటం జరుగుతోంది. ఎంతో మంది ప్రాణాలు అర్పించారన్నారు. బిల్లును ఎకగ్రీవంగా ఆమోదించిన సభ్యులకు

2లో..

### ప్రైవేటు, విదేశీ వర్సిటీలను
## రాష్ట్రానికి రప్పించేందుకు కృషి

- అమరావతిలో బిట్స్ ఏర్పాటుకు కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందన్న మంత్రి
- అమరావతిలో డీప్ టెక్, విశాఖలో ఏఐ వర్సిటీలు రాబోతున్నాయని వెల్లడి
- ప్రైవేటు యూనివర్సిటీల సవరణ బిల్లు చర్చలో ఈ విషయాలను వెల్లడించిన లోకేశ్



**అమరావతి (ప్రశ్న న్యూస్)** రాష్ట్రంలో పెద్ద ఎత్తున ప్రైవేటు, విదేశీ విశ్వవిద్యాలయాలను ప్రోత్సహించాలని నిర్ణయించినట్లు విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ వెల్లడించారు. దేశంలో పేరెన్నికగన్న బిట్స్ ను అమరావతిలో ఏర్పాటుకు 70 ఎకరాలు కేటాయిస్తూ ఇటీవల కేబినెట్ ఆమోదించిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. టాటా గ్రూప్, ఎల్ అండ్ టీ, ఐఐటీ మద్రాసు, యూనివర్సిటీ ఆఫ్ టోక్యోతో కలిసి డీప్ టెక్ యూనివర్సిటీ చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. దీనిని సీఎం చంద్రబాబు నాయుడు ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నారని అన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రైవేటు విశ్వవిద్యాలయాల స్థాపన, క్రమబద్ధీకరణ సవరణ బిల్లు-2025ను మంత్రి నారా లోకేశ్ శాసనసభలో ప్రవేశపెడుతూ దేశంలో విదేశీ విశ్వవిద్యాలయాలను కేంద్రప్రభుత్వం పెద్ద ఎత్తున ప్రోత్సహిస్తోందన్నారు. వివిధ ఫారిన్ వర్సిటీల క్యాంపస్ లను రాష్ట్రానికి రప్పించాలన్నది సభ్యుల మనోగతంగా మంత్రి పేర్కొన్నారు. 2016లో ప్రైవేటు వర్సిటీల చట్టం తేవడం జరిగిందని, గత ప్రభుత్వం దీనికి 5 సవరణలు చేసిందన్నారు.అవి యూజీసీ గైడ్ లైన్స్ కి విరుద్ధంగా ఉన్నాయన్నారు. గ్రీన్ ఫీల్డ్ వర్సిటీ ఏర్పాటు చేయాలంటే టాప్-100 గ్లోబల్ వర్సిటీతో జాయింట్ డిగ్రీ ఉండాలని నిబంధన విధించారు. ఈ విషయంలో యూజీసీ నిబంధనలు వేరుగా ఉన్నాయని మంత్రి తెలిపారు. పూర్తిస్థాయిలో చర్చించి, ఆ చట్టాన్ని సవరించాల్సి ఉందన్నారు. విశాఖలో ఏఐ వర్సిటీ, అమరావతిలో స్పోర్ట్ వర్సిటీ ఏర్పాటు చేయాలని భావిస్తున్నామన్నారు. ఈ నేపథ్యంలో పలు ప్రైవేటు వర్సిటీలు ఎకనమిక్ డెవలప్ మెంట్ బోర్డుతో చర్చలు

2లో..

### ఏపీ అసెంబ్లీలో
## ఫొటో సెషన్

- పార్టీలకతీతంగా ఎమ్మెల్యే, ఎమ్మెల్సీల చిట్ చాట్



**అమరావతి (ప్రశ్న న్యూస్)** ఏపీ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ముగింపు దశకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా మంగళవారం అసెంబ్లీ ప్రాంగణంలో ఎమ్మెల్సీలు, ఎమ్మెల్సీలకు వేర్వేరుగా ఫొటో సెషన్లు ఏర్పాటు చేశారు. ఇందులో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మండలిలో విపక్ష నేత బొత్స

2లో..

### ప్రశ్నోత్తరాలపై సమాధానం చెప్పలేక
## ప్రభుత్వం పారిపోతుంది

- హరీష్ రావు కీలక వ్యాఖ్యలు



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** అసెంబ్లీ లాబీలో మాజీ మంత్రి హరీష్ రావు చిట్ చాట్ లో సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రశ్నోత్తరాలపై సమాధానం చెప్పలేక ప్రభుత్వం పారిపోతుందని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. ఈరోజు కీలకమైన ప్రశ్నలు ఉన్నాయని సమాధానం చెప్పలేక ప్రశ్నోత్తరాలను రద్దు చేసుకుంది. దీనిపైన స్పీకర్‌కు, కార్యదర్శికి అభ్యంతరం చెప్పామన్నారు. తెలంగాణ

2లో..

### తెలంగాణ బీసీ రిజర్వేషన్ బిల్లుకు
## కేంద్రం ఓకే చెబుతుందా.?

### - బీజేపీ నెక్స్ట్ స్టెప్ ఏంటీ.?





**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** బీసీ రిజర్వేషన్ బిల్లు శాసన సభలోను, శాసన మండలిలో ఆమోదం పొందింది. ఇక బీసీ రిజర్వేషన్లు పెరగనున్నాయి. ఇప్పటి దాకా విద్య ఉద్యోగ, రాజకీయ అవకాశాల్లో బీసీలకు 29 శాతం రిజర్వేషన్లు అమల్లో ఉన్నాయి. దాన్ని పెంచుతూ తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దీని కోసం రాష్ట్రవ్యాప్తంగా కుల గణన నిర్వహించింది. ఈ గణనలో 56.36 శాతం బీసీలు రాష్ట్రంలో ఉన్నట్లు తేలింది. ఈ మేరకు బీసీలకు 42 శాతానికి రిజర్వేషన్ల పెంచుతూ రేవంత్ సర్కార్ నిర్ణయం తీసుకుంది. ఆ మేరకు సంబంధింత బిల్లులకు చట్ట సభలు ఆమోద ముద్ర వేశాయి. అంటే ఇక నుంచి విద్యా సంస్థల్లో, ప్రభుత్వ నియామకాల్లో, అదే రీతిలో పంచాయతీ, మున్సిపాలిటీ, కార్పోరేషన్ వంటి స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ల ఫలాలు బీసీలకు దక్కనున్నాయి. ఇంతటితో పని పూర్తి

2లో..

### ఓఆర్ఆర్ - ఆర్ఆర్ఆర్ మధ్య
## ఫ్యూచర్ సిటీ

- 12 జోన్లుగా విస్తరణ - వరల్డ్ క్లాస్ ఎమినిటీస్‌తో ఫోర్త్ సిటీ నిర్మాణం



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** హైదరాబాద్ మహానగర విస్తరణపై రేవంత్ సర్కార్ స్పెషల్ ఫోకస్ పెట్టిన సంగతి తెలిసిందే. ఇప్పటికే ఉన్న హైదరాబాద్, సికింద్రాబాద్, సైబరాబాద్ సిటీలతో పాటుగా కొత్తగా ఫోర్త్ సిటీ (ఫ్యూచర్ సిటీ)ని నిర్మిస్తున్నారు. దాదాపు 30 వేల ఎకరాల్లో అత్యాధునిక

2లో..

### అప్పుడు జగన్ చేసిన తప్పే ఇప్పుడు చంద్రబాబు చేస్తున్నారు

- తీవ్రస్థాయిలో స్పందించిన షర్మిల



2లో..

## అత్యంత కాలుష్య నగరంగా ఢిల్లీ

**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** దేశ రాజధాని న్యూఢిల్లీ మరోసారి అత్యంత కాలుష్య నగరంగా నిలిచింది. అధిక కాలుష్య నగరాల్లో దక్షిణాది నగరాలైన బెంగళూరు, చెన్నై, హైదరాబాద్ కూడా ఉన్నాయి. 2024-25 శీతాకాలంలో ఢిల్లీలో సగటు పీఎం 2.5 స్థాయి క్యూబిక్ మీటర్‌కు 715 మైక్రోగ్రాములుగా రికార్డయింది. ఇతర మెట్రో నగరాలతో పోలిస్తే ఇది చాలా ఎక్కువ. అయితే, ఢిల్లీలో గాలి నాణ్యత గత ఏడాదితో పోలిస్తే మాత్రం మెరుగ్గా ఉంది. గత ఏడాది ఇదే శీతకాలం సమయంలో పీఎం 2.5 స్థాయి క్యూబిక్ మీటర్‌కు 189 మైక్రోగ్రాములుగా రికార్డయింది. ఢిల్లీ తర్వాత పశ్చిమ బెంగాల్‌లోని కోల్‌కతా దేశంలో రెండో అత్యంత కాలుష్య నగరంగా నిలిచింది. 2024-25 శీతాకాలంలో పీఎం 2.5 సగటు స్థాయి క్యూబిక్ మీటర్‌కు 65 మైక్రోగ్రాములుగా నమోదైంది. ముంబై, బెంగళూరు, కోల్‌కతాలో కాలుష్యం గత సంవత్సరంతో పోలిస్తే తగ్గిందని సెంటర్ ఫర్ సైన్స్ అండ్ ఎన్విరాన్‌మెంట్ నివేదికలో వెల్లడయ్యాయి. చెన్నై, హైదరాబాద్‌లో అలాగే ఉన్నట్లు వెల్లడైంది. హైదరాబాద్‌లో పీఎం 2.5 స్థాయి క్యూబిక్ మీటర్‌కు 52 మైక్రోగ్రాములు, ముంబైలో 50, బెంగళూరులో 37, చెన్నైలో 36 మైక్రోగ్రాములు ఉన్నట్లుగా నివేదిక తెలిపింది.

## తప్పుదోవ పట్టించినందుకు రూ.కోటి కట్టండి

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** ప్రభుత్వ భూముల కబ్జాలు ఆగడం లేదు. ఎక్కడ చూసినా అక్రమార్కుల చెరలో పేదలకు చెందాల్సిన ప్రభుత్వ భూములు ఆక్రమణలకు గురి అవుతున్నాయి. ప్రభుత్వం ఎన్నిసార్లు హెచ్చరించినా చట్టాలు తీసుకొచ్చినా వీరు మాత్రం కబ్జాలను ఆపడం లేదు. ప్రభుత్వ ఉద్యోగులు, రెవెన్యూ అధికారుల అండతో రిజిస్ట్రేషన్లు చేసుకుంటున్నారు. ఇటీవల ఇలాంటి ఘటనలు తెలంగాణలో ఎక్కువగా వెలుగు చూస్తున్నాయి. కోట్ల విలువ చేసే భూములను కబ్జాదారుల చెరలోకి వెళ్లిపోతున్నాయి. అయితే ఈ అక్రమ రిజిస్ట్రేషన్లపై తెలంగాణ ప్రభుత్వం కూడా సీరియస్‌గా ఉంది. నిషేధిత జాబితాలో ఉన్న భూములను గజం రిజిస్ట్రేషన్ చేసినా.. కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరికలు కూడా జారీ చేసింది. అయితే ప్రభుత్వ భూముల ఆక్రమణకు సంబంధించి కోర్టులో పిటిషన్ పెండింగ్‌లో ఉండగా మరో పిటిషన్ దాఖలు చేశారు. దీంతో అతడికి కోటి జరిమానా విధించారు. దీనికి సంబంధించి పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. ప్రభుత్వ భూములు పేదల ప్రయోజనాల కోసం ఉండాలనుకునే ప్రాముఖ్యత ఉన్నా కబ్జాదారులు వాటిని స్వాధీనం చేసుకుంటూ ఉన్నారు. ఇటీవల కాలంలో ఈ రకమైన అక్రమ రిజిస్ట్రేషన్లు ఎక్కువగా వెలుగు చూస్తున్నాయి. అయితే దీనిపై తెలంగాణ ప్రభుత్వం తీవ్ర చర్యలు తీసుకునే దిశగా ప్రయత్నాలు చేస్తున్నది. నిషేధిత జాబితాలో ఉన్న భూములను గజం రిజిస్ట్రేషన్ చేసి అక్రమంగా భూములు సొంతం చేసుకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది.ఈ క్రమంలో తెలంగాణ హైకోర్టు పటిషనర్ వెంకట్రామిరెడ్డిపై ఆగ్రహం వ్యక్తం చేసింది. ప్రస్తుతం హైకోర్టులో ఒక పిటిషన్ పెండింగ్‌లో ఉండగా తరువాత మరో పిటిషన్‌ను వేరే బెంచ్‌లో దాఖలు చేశాడు. ఆపై ఆర్డర్ కాపీని తీసుకున్నాడు. ఈ చర్యకు హైకోర్టు ప్రతిస్పందించింది. బండ్లగూడ జాగీర్ ప్రభుత్వ భూములపై పెండింగ్‌లో ఉన్న పిటిషన్‌ను దాచిపెట్టి మరో పిటిషన్ వేయడం ఏంటని పిటిషనర్ వెంకట్రామిరెడ్డిని ప్రశ్నించింది. దీనిపై న్యాయమూర్తి జస్టిస్ నగేష్ భీమపాక అతడికి కోటి రూపాయల జరిమానా విధించారు. ఈ రకమైన తప్పు విధానాలకు గట్టి సమాధానం ఇచ్చింది హైకోర్టు ఈ సంఘటన న్యాయవాద వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.

## సునీతా విలియమ్స్‌కు ప్రధాని మోదీ లేఖ

న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) భారత సంతతికి చెందిన వ్యోమగామి సునీతా విలియమ్స్‌కు దేశ ప్రధాని నరేంద్ర మోదీ లేఖ రాశారు. భారత్‌లో పర్యటించాలని కోరారు. దాదాపు 9 నెలల పాటు అంతరిక్ష కేంద్రంలో చిక్కుకుపోయిన భారత సంతతికి చెందిన వ్యోమగామి సునీతా విలియమ్స్, మరో వ్యోమగామి బుచ్ విల్మోర్ ఎట్టకేలకు బుధవారం ఉదయం 3 గంటల తర్వాత భూమ్మీదకు చేరుకొనున్నారు. ఆ లేఖను కేంద్ర మంత్రి జితేందర్ సింగ్ సోషల్ మీడియా వేదికగా షేర్ చేశారు. ప్రధాని మోదీ సునీతా విలియమ్స్‌కు రాసిన లేఖలో 'సునీతా విలియమ్స్ సురక్షితంగా భూమ్మీదకు చేరాలని ప్రపంచం మొత్తం ఎదురుచూస్తోంది. ఆమె వేలమైళ్లు దూరంలో ఉన్నా మన హృదయాలకు దగ్గరగానే ఉన్నారు. ఆమె ఆరోగ్యం బాగుండాలని దేశ ప్రజలు ప్రార్థిస్తున్నారు' అని గుర్తు చేశారు. అంతేకాదు, మోదీ తన అమెరికా పర్యటనలో గతేడాది జూన్ 5న అంతరిక్ష కేంద్రానికి వెళ్లి, ప్రతికూల పరిస్థితుల కారణంగా సునీతా విలియమ్స్, మరో వ్యోమగామి బుచ్ విల్మోర్‌లు అక్కడ చిక్కుకున్నారు. అప్పటి నుంచి ఆస్ట్రోనాట్స్‌ను భూమ్మీదకు తెచ్చేందుకు నాసా ప్రయత్నాలు చేస్తూనే ఉంది. ఆ ప్రయత్నాలతో పాటు ఆస్ట్రోనాట్స్ గురించి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో పాటు మాజీ అధ్యక్షుడు జోబైడెన్ వద్ద ఆరా తీసినట్లు లేఖలో తెలిపారు.

## కులగణనను వ్యతిరేకిస్తే బీసీల హక్కులకు అడ్డుపడినట్టే

చేశారు.మండల్ కమిషన్ నివేదిక ప్రకారం దేశంలో బీసీల శాతం 52%గా ఉన్నప్పటికీ, తెలంగాణ కులసర్వే ద్వారా ఈ సంఖ్య 56.36%గా నిర్ధారించబడింది. కుల గణన ప్రక్రియ పూర్తయినందున, భవిష్యత్‌లో రాజకీయ, విద్య, ఉద్యోగ రిజర్వేషన్ల పెంపు సాధ్యమవుతుందని సీఎం చెప్పారు. ప్రజలకు నిజమైన న్యాయం కల్పించేందుకు ఈ కులసర్వే బిల్లు అసెంబ్లీలో ఆమోదించామన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ బీసీలకు అండగా ఉంటుందని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. గతంలో పీసీసీ అధ్యక్షులుగా పనిచేసినవారిలో ఎక్కువ మంది బీసీలే ఉన్నారని గుర్తుచేశారు. కుల గణన ఒక భగవద్గీత, బైబిల్, ఖురాన్ లాంటిదని పేర్కొంటూ, దీని ద్వారా భవిష్యత్తులో అవసరమైన మార్పులను చేర్చుకునే అవకాశం ఉంటుందని అన్నారు.కొంతమంది కులం ముసుగులో రాజకీయ ప్రయోజనాల కోసం బీసీ వర్గాలను తప్పుదారి పట్టించే ప్రయత్నం చేస్తున్నారని, అటువంటి వారిని విశ్వసించొద్దని సీఎం హెచ్చరించారు. కులసర్వేను వ్యతిరేకించడం అంటే భవిష్యత్తులో బీసీల హక్కులను అడ్డుపడటమేనని, ఇది వారి స్వంత నష్టానికి దారితీస్తుందని చెప్పారు. హక్కుల సాధన కోసం బీసీలు స్వయంగా ముందుకు రావాలని, ప్రభుత్వం అండగా ఉంటుందని స్పష్టం చేశారు. ఈ కుల గణన తెలంగాణలో సామాజిక న్యాయానికి కొత్త దిశను చూపిస్తుందని, బీసీల హక్కులకు బలమైన అస్త్రంగా నిలుస్తుందని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

## ఆధార్‌కు ఓటర్ కార్డు అనుసంధానం

చట్టం-1950,అలాగే సుప్రీంకోర్టు ఇటీవల ఇచ్చిన తీర్పులను అనుసరించి ఓటర్ గుర్తింపు కార్డులను ఆధార్ కార్డుతో అనుసంధానం చేసేందుకు ఈసీ చర్యలు చేపట్టింది. ఆ క్రమంలో యూఐడీఏఐ, ఈసీల మధ్య సాంకేతిక పరమైన అంశాలపై ఓ స్పష్టత తీసుకోనుంది. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం ఇప్పటికే చాలా వరకు ఓటర్,ఆధార్ అనుబంధాన్ని ఓటర్లు స్వచ్ఛందంగా చేసుకున్నారు. అయితే తప్పనిసరి కాదు. స్వచ్ఛందంగా ఆన్ లైన్ లో చేసుకునే వెసులుబాటు ఉంది. అయితే ఓటర్ ఐడీని ఆధార్ కార్డుతో అనుసంధానం చేయడం విషయంలో భారతదేశంలో చాలా కాలంగా వివాదం నడుస్తోంది. ఈ విషయంలో ప్రభుత్వం మరియు ఎన్నికల సంఘం ఒక వైపు ఉండగా, ప్రతిపక్ష పార్టీలు, గోప్యతా హక్కుల కార్యకర్తలు మరో వైపు వాదనలు వినిపిస్తున్నారు. ఆధార్‌తో ఓటరు ఐడీ అనుసంధానం చేయడం వల్ల వ్యక్తుల వ్యక్తిగత డేటా దుర్వినియోగం కావచ్చని కొన్ని సంఘాల నుంచి ఆందోళన వ్యక్తమవుతోంది. సుప్రీంకోర్టు 2018లో ఆధార్‌పై ఇచ్చిన తీర్పులో, గోప్యత ఒక ప్రాథమిక హక్కు అని పేర్కొంది . ఆధార్ వినియోగాన్ని కొన్ని ప్రత్యేక ప్రయోజనాలకు మాత్రమే పరిమితం చేసింది. ఓటరు ఐడీతో లింక్ చేయడం ఈ తీర్పును ఉల్లంఘించే అవకాశం ఉందని డేటా లీక్ అయితే లేదా ప్రభుత్వం దీన్ని నిఘా కోసం ఉపయోగిస్తే పౌరుల గోప్యతకు ముప్పు వాటిల్లుతుందనే భయాన్ని ప్రతిపక్ష పార్టీలు వ్యక్తం చేశాయి. 2015లో ఎన్నికల సంఘం ఆధార్‌తో ఓటరు ఐడీలను ప్రయోగాత్మకంగా అనుసంధానం చేసినప్పుడు, ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో దాదాపు 55 లక్షల ఓటర్ల పేర్లు ఓటరు జాబితా నుండి తొలగించబడ్డాయనే ఆరోపణలు వచ్చాయి. ఆధార్ లేని లేదా ఆధార్ వివరాలు సరిపోలని వారి ఓటు హక్కు కోల్పోయే ప్రమాదం ఉందని ప్రతిపక్షాలు వాదిస్తున్నాయి. ముఖ్యంగా పేదలు, వలస కార్మికులు, గిరిజనులు వంటి వర్గాల వద్ద ఆధార్ కార్డు లేకపోవడం లేదా సరైన వివరాలు లేకపోవడం వల్ల వారు ఓటు వేసే అవకాశాన్ని కోల్పోవచ్చని ఆందోళన వ్యక్తమవుతోంది. అయితే ప్రభుత్వం, ఎన్నికల సంఘం ఆధార్‌తో అనుసంధానం చేయడం వల్ల నకిలీ ఓటర్లను గుర్తించ వచ్చని వాదిస్తున్నాయి. 2021లో పార్లమెంట్‌లో ఆమోదం పొందిన ఎన్నికల చట్టాల సవరణ బిల్లు ప్రకారం, ఆధార్‌తో ఓటరు ఐడీ అనుసంధానం ఐచ్ఛికం మాత్రమేనని ప్రభుత్వం చెప్పింది. అయితే ఇప్పుడు ఐచ్చికంగానే ఈసీ ఓటర్ కార్డుకు ఆధార్ అనుసంధానం చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి.

## ఓఆర్ఆర్ - ఆర్ఆర్ఆర్ మధ్య ఫ్యూచర్ సిటీ

సౌకర్యాలతో, భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా ఫ్యూచర్ సిటీని నిర్మించేందుకు రేవంత్ సర్కార్ రెడీ అయింది. ఇందులో భాగంగా హెచ్ఎండీఏ తరహాలో ఫ్యూచర్‌సిటీ అభివృద్ధి కోసం ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీని ఏర్పాటు చేసింది. దీనికి ముఖ్యమంత్రి ఛైర్మన్‌గా వ్యవహరించనున్నారు. ప్రస్తుత హైదరాబాద్ ఔటర్ రింగు రోడ్డు, రీజినల్ రింగు రోడ్డు మధ్య మొత్తం 56 గ్రామాలతో ఈ ఫ్యూచర్ సిటీని అభివృద్ధి చేయనున్నారు. అయితే ఈ అథారిటీ పరిధిలోకి వచ్చే ప్రాంతాలకు పక్కా మాస్టర్ ప్లాన్ ప్రకారం అభివృద్ధి చేయాలని ఆలోచిస్తున్నారు. ప్రస్తుతం ఎఫ్సీడీఏ పరిధిలోకి 56 గ్రామాలను తీసుకున్నారు. గతంలో ఇందులోని కొన్ని గ్రామాలు హెచ్ఎండీఏ పరిధిలో ఉండగా తాజాగా ఎఫ్సీడీఏ పరిధిలో కలిపారు. ఔటర్ రింగ్‌రోడ్ అవతల, శ్రీశైలం నేషనల్ హైవే, నాగార్జున సాగర్ స్టేట్ హైవేల పరిధిలోని పలు గ్రామాలను సైతం దీని పరిధిలోకి తీసుకొచ్చారు. హైదరాబాద్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ పరిధిలోని శంషాబాద్, దాని పరిసర ప్రాంతాలు సైతం ఎఫ్సీడీఏ పరిధిలో చేర్చారు. ఫ్యూచర్ సిటీ నిర్మాణంలో భాగంగా మీర్ఖాన్ పేట గ్రామంలో యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ అండ్ ఎడ్యుకేషన్ హబ్ నిర్మిస్తున్నారు. దీంతో పాటుగా అథారిటీ పరిధిలోని పలు హబ్లను కలిపి 12 జోన్లుగా విస్తరించే ఫ్లాన్ ఉందని అధికారులు వెల్లడించారు. ఈ ప్రాంతంలోనే తెలంగాణ ఇండస్ట్రియల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ అధ్వర్యంలో ఇండస్ట్రియల్ క్లస్టర్లు, ఎకనామిక్ జోన్లు అభివృద్ధి చేయనున్నారు. అథారిటీ పరిధిలోనే కాంప్రెహెన్సివ్ మాస్టర్‌ప్లాన్‌తో పాటు అన్ని ప్రాంతాలకు మల్టీ మోడల్ కనెక్టివిటీ, మోడరన్ అర్బన్ ఎమినిటీస్ సైతం కల్పించనున్నారు.

### దేశంలో 45 శాతం ఎమ్మెల్యేలపై

# క్రిమినల్ కేసులు

(ఏడీఆర్) రిపోర్ట్ ప్రకారం తెలుగు రాష్ట్రాలు టాప్ లో నిలిచాయి. ఎన్నికల సమయంలో నేతలు సమర్పించిన ప్రకారం దేశంలోని ఎమ్మెల్యేలలో 45 శాతం మందిపై క్రిమినల్ కేసులు ఉన్నాయని పేర్కొంది. 28 రాష్ట్రాలు, 3 కేంద్ర పాలిత ప్రాంతాల్లోని 1,861 మంది ఎమ్మెల్యేలపై క్రిమినల్ కేసులు ఉన్నట్లు వెల్లడించింది. ఈ మేరకు రూపొందించిన డేటలో దేశవ్యాప్తంగా మొత్తం 4123 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. వారిలో 24 మంది సభ్యుల అఫిడవిట్లు సరిగ్గా స్కాన్ చేయలేదని వాటి కారణంగా వాటిని విశ్లేషించలేదని ప్రకటించింది. ఇక మిగిలిన 4092 మంది ఎమ్మెల్యేల్లో 1,861 మంది ఎమ్మెల్యేలపై క్రిమినల్ కేసులు ఉన్నట్లు తేల్చింది. దాదాపు ఇది 45 శాతం వరకు వస్తుండగా అందులో 29 శాతం ఎమ్మెల్యేలపై హత్య, హత్యాయత్నం, అపహరణ, మహిళలపై నేరాలు లాంటి తీవ్ర అభియోగాలు ఉన్నట్టు రిపోర్టులో స్పష్టం చేసింది. ఇక 28 రాష్ట్రాలు, 3 కేంద్ర పాలిత ప్రాంతాల్లో అత్యధిక కేసులున్న రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ నిలిచింది. ఏపీలోని 175 ఎమ్మెల్యేల్లో ఏకంగా 138 మందిపై క్రిమినల్ అభియోగాలు ఉన్నాయి. దాదాపు ఇది 79 శాతానికి సమానం. అలానే రెండో స్థానంలో కేరళ-తెలంగాణలు సంయుక్తంగా ఉన్నాయి. ఈ రాష్ట్రాల్లో దాదాపు 69 శాతం మంది ఎమ్మెల్యేలపై కేసులున్నాయి. 66 శాతంతో బీహార్ మూడో స్థానంలో నిలవగా 65 శాతంతో మహారాష్ట్ర నాలుగో స్థానం దక్కించుకుంది. ఐదవ స్థానంలో 59 శాతంతో తమిళనాడు ఉంది. చిన్న కేసు ఉంటేనే ప్రభుత్వ ఉద్యోగాలకు కూడా ఎలిజిబుల్ కానీ ఈరోజుల్లో ప్రజలను పాలంచే నాయకులకు మాత్రం ఈ వెసులుబాటు ఎందుకని విమర్శలు గుప్పిస్తున్నారు. ప్రజలకు ఆదర్శంగా నిలబడాల్సిన నాయకులు పోయి.. కేసులున్న వారే రూలింగ్ చేస్తున్నారని మండిపడుతున్నారు. ఒకప్పుడు రాజకీయాల్లో మచ్చ లేకుండా ప్రజాసేవకే అంకితం అయిన నేతలు ఉంటే ఇప్పుడు మాత్రం ఈ పరిస్థితి ఏర్పడింది అని అసహనం వ్యక్తం చేస్తున్నారు.

## ప్రైవేటు, విదేశీ వర్సిటీలను రాష్ట్రానికి రప్పించేందుకు కృషి

జరుపుతున్నాయని తెలిపారు. యూనివర్సిటీ ఆఫ్ టోక్యో, ఏఎంఈ వర్సిటీ ఫిలిప్పీన్స్ ఆసక్తి కనబర్చాయని చెప్పారు. ఇతర వర్సిటీల ప్రతినిధులు కూడా చర్చలకు వస్తున్నారన్నారు. పెద్ద ఎత్తున ప్రైవేటు రంగంలో భారత్ లో టాప్ వర్సిటీలతో పాటు విదేశీ యూనివర్సిటీలను ఏపీకి తెచ్చేవిధంగా ప్రోత్సహిస్తామని మంత్రి లోకేశ్ అన్నారు. కేవలం అమరావతి, విశాఖపట్నంకే కాకుండా అన్నిప్రాంతాలకు తెస్తామన్నారు. ఇన్సెంటివ్ లు అధికంగా ఇచ్చి రాయలసీమకు కూడా వర్సిటీలు రప్పించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. కనిగిరి ప్రాంతానికి ట్రిపుల్ ఐటీ ఏర్పాటు అంశాన్ని పరిశీలిస్తామన్నారు. ఆంధ్రకేసరి యూనివర్సిటీని 2022లో ఎటువంటి శాంక్షన్ పోస్టులు లేకుండా ప్రకాశం జిల్లాలో ఏర్పాటు చేసినట్లు చెప్పారు. దీనివల్ల ప్రొఫెసర్లు, సిబ్బంది కూడా ఇబ్బంది పడుతున్నారని మంత్రి పేర్కొన్నారు. ప్రభుత్వ యూనివర్సిటీల బలోపేతానికి దాతలు కూడా ముందుకు వస్తున్నారన్నారు. ఇందుకోసం ప్రత్యేకమైన మెకానిజం ఏర్పాటు చేయాల్సి ఉందన్నారు. ఆంధ్రకేసరి యూనివర్సిటీని కూడా అభివృద్ధి చేస్తామని చెప్పారు. తెలుగుదేశం పార్టీ, కూటమి ప్రభుత్వం ఎప్పుడూ విద్యకు ప్రాధాన్యత నిస్తుందని మంత్రి లోకేశ్ తెలిపారు. ప్రధానంగా ఉన్నత విద్యకు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వడం జరిగిందన్నారు. 2016లో ప్రైవేటు వర్సిటీల ఏర్పాటుకు ఒక ప్రత్యేక చట్టాన్ని ఆనాటి తెలుగుదేశం ప్రభుత్వం తీసుకువచ్చిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. చంద్రబాబు అభివృద్ధి వికేంద్రీకరణ జరగాలనే ఉద్దేశంతో విశాఖపట్నానికి సెంచురియన్ వర్సిటీ మంజూరు చేసి, 75 ఎకరాలు, 4.75లక్షల చదరపు అడుగుల్లో భవనాలు ఏర్పాటు చేశారని తెలిపారు. 23 ప్రోగ్రామ్ లలో 133 మంది అధ్యాపకుల ద్వారా 2,550 మంది విద్యార్థులు అక్కడ శిక్షణ పొందుతున్నారని చెప్పారు. దీనికి అనుబంధంగా 8 సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్, 3 ఇంక్యుబేషన్ సెంటర్లు పనిచేస్తున్నాయన్నారు. ఇందుకు సంబంధించిన ట్రస్ట్ పరిధి ఒడిశాలో ఉండటంతో కొన్ని పాలనాపరమైన సమస్యలను వారు ఎదుర్కోవాల్సి వచ్చిందని, సకాలంలో నిధులు వారికి రాలేదని తెలిపారు. ఈ వర్సిటీ అభివృద్ధికి స్పాన్సరింగ్ బాడీగా ఏపీలో అనుమతి ఇవ్వాలని, ఇన్‌కం ట్యాక్స్ సీయూటీఎఫ్ ఏపీ కింద ఉంచాలని కోరారు. వర్సిటీలకు సంబంధించి సవరణ చేయాలంటే శాసనసభ, మండలికి మాత్రమే అధికారం ఉందన్నారు. అందుకే ఈ సవరణ బిల్లు ప్రతిపాదిస్తున్నామని మంత్రి లోకేశ్ పేర్కొన్నారు. అంతకుముందుకు అనకాపల్లి ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ మాట్లాడుతూ రాష్ట్రంలోకి ప్రైవేటు విదేశీ విశ్వవిద్యాలయాలను అనుమతించే విషయమై పరిశీలించాలని కోరారు. బుచ్చయ్యచౌదరి మాట్లాడుతూ రాష్ట్రం నుంచి లక్షలాది మంది విద్యార్థులు ఉన్నత విద్యకోసం ఇతర దేశాలు, ఇతర రాష్ట్రాలకు వెళ్తున్నారన్నారు. దీనివల్ల రాష్ట్ర సంపద కూడా పొరుగు రాష్ట్రాలకు తరలిపోతోందని తెలిపారు. కొన్ని వర్సిటీలు ఇక్కడ ఏర్పాటు చేసినా ఐటీ, జీఎస్టీ రిజిస్ట్రేషన్ వేరే ప్రాంతాల్లో ఉండటం వల్ల ఆదాయం అక్కడకు వెళుతోందన్నారు. ప్రైవేటు యూనివర్సిటీలు ఇంకా పెద్ద ఎత్తున రాష్ట్రానికి రప్పించేందుకు సబ్సిడీపై వారికి భూములు ఇవ్వాలని సూచించారు. మన రాష్ట్రంలో కూడా ప్రైవేటు రంగంలో పెద్ద ఎత్తున జాతీయ, అంతర్జాతీయస్థాయి వర్సిటీలను ప్రోత్సహించాలని కోరారు. కనిగిరి ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ కనిగిరిలో ట్రిపుల్ ఐటీ విషయంలో గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని, తిరిగి ప్రారంభించాలని కోరారు. ప్రకాశం జిల్లాలో ఆంధ్రకేసరి యూనివర్సిటీని అభివృద్ధి చేయాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

### తెలంగాణ బీసీ రిజర్వేషన్ బిల్లుకు

# కేంద్రం ఓకే చెబుతుందా.?

అయినట్లు కాలేదు. కేవలం రాష్ట్ర ప్రభుత్వంలోని చట్ట సభలు బిల్లుకు ఆమోద తెలిపి కేంద్రానికి పంపనుంది.

### పార్లమెంట్‌లో ఓకే అయితేనే..

దేశంలో రిజర్వేషన్ల పెంచాలన్నా, తగ్గించాలన్నా, ఆయా కులాల జాబితాను మార్చాలన్నా రాష్ట్రాలకు అధికారం లేదు. ఈ అంశం కేంద్ర జాబితాలోది. కేంద్రమే నిర్ణయం తీసుకోవాలి. ఇక చట్ట సభల ఆమోదం పొందిన ఈ రిజర్వేషన్ల పెంపు బిల్లును రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి పంపనుంది. ఆ బిల్లును పార్లమెంట్ మూడింట రెండు వంతుల మెజార్టీతో ఆమోదించాలి. ఎందుకంటే సుప్రీంకోర్టు గతంలో ఇచ్చిన తీర్పుల ప్రకారం ఎస్సీ,ఎస్టీ, బీసీలకు ఇచ్చే రిజర్వేషన్లు 50 శాతానికి మించకూడదు. అలా మించితే రాజ్యాంగ సవరణ చేసి షెడ్యూల్ -9లో చేర్చాలి. ఈ రిజర్వేషన్లు బీసీలకు రిజర్వేషన్ పెంచి ఇస్తే ప్రస్తుతం ఎస్సీలకు 15శాతం, ఎస్టీలకు 10 శాతం కలుపుకుంటే మొత్తం 67 శాతానికి చేరుకుంటుంది. ఇది సుప్రీం కోర్టు తీర్పులకు వ్యతిరేకం. అలా సవరణ చేయాలంటే అందుకు సరైన కారణాలు వెల్లడించారు. అందుకు తగిన గణాంక సమాచారం అందుబాటులో ఉంటే అప్పుడు తగిన కారణాలతో రిజర్వేషన్లు 50 శాతం కంటే ఎక్కువగా పెంచుకోవచ్చని సుప్రీంకోర్టు ఉత్తర్వులు ఉన్నాయి. ఈ కారణలతోనే రేవంత్ సర్కార్ బీసీ కమిషన్ ఏర్పాటు చేసి లీగల్‌గా ఎదుర్కునే రీతిలో పటిష్టంగానే బీసీ గణన చేపట్టింది. సమగ్ర కుటుంబ సర్వే తర్వాతనే బీసీ లెక్కలను తెల్చి చెప్పింది. ఆ తర్వాత చట్టసభల్లో ఈ బిల్లులకు ఆమోద ముద్ర పడింది. ఇక ఇప్పుడు బీసీ రిజర్వేషన్ల పెంపు బంతి కేంద్రం కోర్టులో పడేసింది. పార్లమెంట్‌లో మూడింట రెండు వంతుల మద్దతు ఇస్తే రాజ్యాంగ సవరణ వీలవుతుంది. అప్పుడే రాష్ట్రంలో పెంచిన బీసీ రిజర్వేషన్లు అమల్లోకి వస్తాయి.

### మోడీ సర్కార్ మరి బీసీ రిజర్వేషన్లకు పచ్చ జెండా ఊపుతుందా.?

కాంగ్రెస్ అధికారంలోకి రాక ముందే బీసీ గణన చేపడతామని చెప్పింది. బీసీ రిజర్వేషన్లు పెంచాల్సిన అవసరం ఉందని ఆ పార్టీ ముఖ్యనేత రాహూల్ గాంధీ చెప్పారు. తెలంగాణ ఎన్నికల్లో ఇదే ప్రస్తావించారు. అందుకు అనుగుణంగా రేవంత్ సర్కార్ ఇప్పుడు బీసీ రిజర్వేషన్ల పెంపు బిల్లును ఆమోదించి కేంద్రానికి పంపింది. అయితే దేశవ్యాప్త కులగణన విషయంలో మోదీ సర్కార్ సానుకూలంగా స్పందిస్తుందా అన్నది వేచి చూడాలి. ఎందుకంటే పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో బీసీలంతా ఐక్యంగా ఉండాలని, బీసీ లెక్కలు అవసరం లేదన్న రీతిలో మోదీ నర్మగర్భంగా తన అభిప్రాయాన్ని వెల్లడించారు. ఇప్పుడు తెలంగాణలో బీసీ రిజర్వేషన్లు పెంపు బిల్లుకు ఆమోద ముద్ర వేస్తే అది కాంగ్రెస్ పార్టీకి దేశవ్యాప్తంగా ఓ అస్త్రంగా మారనుంది. తెలంగాణలో కాంగ్రెస్ ను గెలిపించినందుకు మేం బీసీలకు మేలు చేసేలా రిజర్వేషన్లు పెంచామని, పార్టీ మ్యానిఫెస్టోలో పెట్టింది చేసి చూపించామని చెప్పుకునే పరిస్థితి ఉంటుంది. అలా బీసీ ఓటు బ్యాంకు కాంగ్రెస్‌కు దగ్గరయ్యే అవకాశం లేకపోలేదు. ఇలా కాంగ్రెస్‌కు అనుకూలంగా ఉండేలా మోదీ సర్కార్ తెలంగాణ బీసీ రిజర్వేన్ల పెంపు బిల్లుకు సానుకూలంగా స్పందిస్తుందా లేదా చూడాలి.

### బీసీ ఉచ్చులో బీజేపీ ఇరుక్కుంటుందా.?

తెలంగాణ బీసీ రిజర్వేషన్ల పెంపునకు అనుకూలంగా ఎన్డీఏ ప్రభుత్వం ఆమోద ముద్ర వేస్తే తేనె తుట్ట కదిపినట్లే. ఇదే రీతిలో అన్ని రాష్ట్రాల నుంచి రిజర్వేషన్ల పెంచాలన్న డిమాండ్లు వస్తాయి. బీజేపీ పాలిత రాష్ట్రాల నుంచి ఈ సమస్య ఎదురుకావచ్చు. ఒక వేళ ఈ రిజర్వేషన్ల బిల్లుపై ఎలాంటి చర్చ లేకుండా పక్కన పెడితే బీసీ వ్యతిరేక పార్టీగా బీజేపికి తెలంగాణలోను, దేశవ్యాప్తంగా ముద్రపడే అవకాశం ఉంటుంది. ఇలాంటి డిమాండ్లే ఏపీ నుంచి, ఇతర ఎన్డీఏ భాగస్వామ్య పక్షాల నుంచి వచ్చే అవకాశం ఉంది. వారిని కాదని కేంద్రంలో బలహీనంగా ఉన్న బీజేపీ పార్టీ నిర్లయం తీసుకోలేని పరిస్థితి. ఒక వేళ తీసుకుంటే ఆ సక్సెస్ తన ఖాతాలో పడుతుందా లేక మొదటి నుంచి బీసీ రాగం వినిపించిన కాంగ్రెస్ ఖాతాలో పడుతుందా అన్న డైలమా కమలనాథుల్లో లేకపోలేదు. రానున్న రోజుల్లో ఈ బీసీ ఉచ్చు నుంచి బీజేపీ ఎలా తప్పుకుంటుందో వేచి చూడాలి. అయితే తెలంగాణలోని రాజకీయ పార్టీలను తీసుకుని ప్రధానికి కలవాలని ఇప్పటికే సీఎం రేవంత్‌రెడ్డి ఏర్పాట్లు చేస్తున్నారు. అయితే ఈ రిజర్వేషన్ల బిల్లు ఎందాక ముందుకు సాగి ఆచరణలోకి వస్తుందో మాత్రం వేచి చూడాలి.

## ఎస్సీ వర్గీకరణకు తెలంగాణ అసెంబ్లీ ఆమోదం

కృతజ్ఞతలు తెలిపారు. 1960 లోనే ఉమ్మడి రాష్ట్రంలో దామోదరం సంజీవయ్య లాంటి దళితున్ని ముఖ్యమంత్రిని చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదని రేవంత్ గుర్తు చేశారు. దళితుడు మల్లికార్జున ఖర్గేను ఏఐసీసీ అధ్యక్షుడిగా పార్టీ నియమించిందన్నారు. పంజాబ్ కేసు సుప్రీం కోర్టులో సుదీర్ఘంగా కొనసాగింది మేం అధికారంలోకి వచ్చాక ఏడుగురు జడ్జిల ముందు ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా న్యాయవాదితో సుప్రీం కోర్టులో మన వాదనలు వినిపించామన్నారు. సుప్రీంకోర్టు తీర్పు వచ్చిన వెంటనే వర్గీకరణకు అనుకూలంగానే శాసనసభలో తీర్మానం చేశామని గుర్తు చేశారు. మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు చేశాం న్యాయనిపుణులను సంప్రదించి వన్ మెన్ కమిషన్ ను ఏర్పాటు చేశామన్నారు.ఎస్సీ వర్గీకరణపై వన్ మెన్ కమిషన్ ఇచ్చిన నివేదికను తూచ తప్పకుండా ఆమోదించామని 59 ఉపకులాలను మూడు గ్రూపులుగా విభజించి 15 శాతం రిజర్వేషన్లు వారికి పంచామన్నారు. ఎస్సీ వర్గీకరణ పోరాటంలో ప్రాణాలు కోల్పోయినవారి కుటుంబాలను ప్రభుత్వం ఖచ్చితంగా ఆదుకుంటుందని హామీ ఇచ్చారు. వారి కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్లు, రాజీవ్ యువ వికాసం పథకాల్లో ప్రాధాన్యం కల్పిస్తామని ప్రకటించారు. వర్గీకరణ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని అందరూ సమర్థిస్తున్నారని 2026 జనగణన పూర్తి కాగానే ఆ లెక్కల ప్రకారం ఎస్సీ రిజర్వేషన్లు పెంచుతామని హామీ ఇచ్చారు. రిజర్వెన్లు పెంచడం వాటిని సహేతుకంగా పంచడం మా బాధ్యత అని రేవంత ప్రకటించారు. సభా నాయకుడిగా తాను మాట ఇస్తున్నానని ఇందిరమ్మ రాజ్యంలో మీకు అన్యాయం జరగదన్నారు. రిజర్వేషన్లను పెంచి వాటిని అమలు చేసే బాధ్యత మేం తీసుకుంటామన్నారు. సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణ రాష్ట్రాల ఇష్టం అని చెప్పడంతో ఈ బిల్లు ఆధారంగా ఎస్సీ వర్గీకరణ జరుగుతుంది. కేంద్రం ఆమోదం అవసరం లేదు.

## ఏపీ అసెంబ్లీలో ఫొటో సెషన్

సత్యనారాయణ సహా పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలు ఆసక్తికర దృశ్యాలు చోటు చేసుకున్నాయి. ఏపీ ఎమ్మెల్సీల ఫొటో సెషన్ సందర్భంగా పలువురు సభ్యులు తమ అభిప్రాయాలను పంచుకున్నారు. మండలి డిప్యూటీ ఛైర్మన్ జాకియా ఖానం సీఎం చంద్రబాబుతో మాట్లాడుతూ, "మీతో ఫొటో దిగడం నా అదృష్టం" అని వ్యాఖ్యానించారు. దీనిపై చంద్రబాబు మాట్లాడకపోయినా ఈ వ్యాఖ్యలతో వైసీపీ ఎమ్మెల్సీలు మాత్రం కంగుతున్నట్లు తెలుస్తోంది.

అలాగే త్వరలో రిటైర్ రాబోతున్న ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణరావు సీఎం చంద్రబాబును ప్రత్యేకంగా కలిసి ఫొటో దిగాలని కోరారు. తాజాగా గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆలపాటి రాజా చేతిలో ఓడిన లక్ష్మణరావు కోరికను చంద్రబాబు మన్నించి ఫొటో దిగారు. అలాగే మండలిలో ఛైర్మన్ తమకు సరిగా మైక్ ఇవ్వడం లేదని మంత్రి నారా లోకేశ్ సీఎం చంద్రబాబు, ఛైర్మన్ మోషేన్ రాజు సమక్షంలో సరదాగా వ్యాఖ్యానించగా దీనిపై సీఎం స్పందిస్తూ, "పట్టుబట్టి మీరే మైక్ తీసుకోవాలి" అని సూచించారు. ఫొటో సెషన్ ముందు వరుసలో అవకాశం ఉందా అని మండలిలో విపక్ష నేత బొత్స సత్యనారాయణ ప్రశ్నించగా ప్రతిపక్ష నేతగా మీకు ముందు వరుసలో సీటు ఉందని చీఫ్ విప్ పంచుమర్తి అనురాధ తెలిపారు. అయితే బొత్స పొరపాటున వేరే కుర్చీలో కూర్చున్నారు. దీంతో డిప్యూటీ సీఎం సీటుకు ఇబ్బంది కలుగుతుందని గ్రహించిన మంత్రి నారా లోకేష్, బొత్సను ఏమీ అనకుండా మరో కుర్చీ ఏర్పాటు చేయించారు.

## ప్రశ్నోత్తరాలపై సమాధానం చెప్పలేక ప్రభుత్వం పారిపోతుంది

ప్రభుత్వం హెచ్ఎండీఏ భూములు తాకట్టు పెట్టి 20 వేల కోట్లు అప్పు తెస్తుంది. టీజీఐఐసీ 10 వేల కోట్లు, హెచ్ఎండీఏ ఆస్తులు కుదబెట్టి 20 వేల కోట్లు, హెచ్ఎండబ్ల్యూఎస్ 10 వేల కోట్లు, జీహెచ్ఎంసీ ఆస్తులను తాకట్టు పెట్టి 10 వేల కోట్లు అప్పులు మొత్తం 50 వేల కోట్లను అప్పు చేస్తుంది.

### ప్రతిపక్షాల గొంతు నొక్కుతున్నారు, వెబ్‌సైట్లో జీవోలు కూడా లేవు

బీఆర్ఎస్ సభ్యుల ప్రశ్నలపై సమాధానం చెప్పలేక ప్రభుత్వం మా గొంతు నొక్కే ప్రయత్నం చేస్తుంది. సభ్యుల హక్కులను స్పీకర్ కాపాడాలి. జీవోలను సైతం వెబ్‌సైట్‌లో పెట్టడం లేదు. ఆంధ్ర జలదోపిడి కారణంగా మహబూబ్ నగర్, నల్లగొండలో పంటలు ఎండిపోతున్నాయి. రైతు భరోసా వానకాలం వేశారా లేదా అని ప్రశ్న వేస్తే దానిని రద్దు చేశారు. కొనుగోలు కేంద్రాలు సకాలంలో ఏర్పాటు చెయ్యకపోవడం వల్ల తక్కువ ధరకు రైతులు పంటలు అమ్ముకొని నష్టపోయారు.బీఆర్ఎస్ హయంలో 70 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశాం. ప్రస్తుత ప్రభుత్వం కేవలం 52 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం మాత్రమే కొనుగోలు చేసింది. మేం 54 లక్షల మెట్రిక్ టన్నుల సన్న వరి ధాన్యం కూడా కొనుగోలు చేస్తామన్నారు. కొన్నది 24 లక్షల మెట్రిక్ టన్నులు. ధాన్యం కొనుగోళ్లలో ఈ ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందింది. యాసంగి సీజన్ సంబంధించి రైతు భరోసా ఇంతవరకు ఇవ్వలేదు.

### పంటలు ఎండిపోతున్నా పట్టించుకోని ప్రభుత్వం

వరంగల్ జిల్లాలో దేవాదుల కింద పంటలు ఎండిపోతున్నాయి. మల్లన్న సాగర్, దుబ్బాకలో పంటలు ఎండిపోతున్నాయి. వీటి పైన మేము ప్రశ్నలు వేస్తే ప్రశ్నోత్తరాలు రద్దు చేశారు. రైతు రుణమాఫీ కోసం రైతులు ఎదురుచూస్తున్నారు. నా నియోజకవర్గంలో రైతు భరోసా క్రింద రైతులకు 39 కోట్లు మాత్రమే వేశారు. ఇంకా 37 కోట్లు రావాల్సింది. మల్లన్న సాగర్ క్రింద పంటలు ఎండిపోతున్నాయి. ప్రాజెక్టులలో నీళ్లు ఉన్నా, పంటలకు నీళ్లు ఇవ్వడం లేదు. కాంగ్రెస్ ప్రశ్నలకు సమాధానం ఇవ్వలేక హడావిడిగా ప్రశ్నోత్తరాలను ఎత్తివేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం సమాధానాలు ఇవ్వడానికి భయపడుతుంది. సభ్యులకు తెలియకుండా ప్రశ్నోత్తరాల్లో ప్రశ్నలు మారుతున్నాయి.సిద్ధిపేట నియోజకవర్గంలో 43,363 మంది రైతులు ఉన్నారు. వారిలో 22,949 మంది రైతులకు మాత్రమే రుణమాఫీ అయ్యింది. ఇంకా 20,514 మంది రైతులకు రుణమాఫీ కాలేదు. ఇంకా 22 వేల మంది రైతులకు రైతు భరోసా రాలేదు. 39 కోట్లు రైతు భరోసా అందింది. రావాల్సింది 37 కోట్లు ఉంది. రుణమాఫీ పూర్తయిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు పదే పదే చెబుతున్నారు, కానీ ఇంకా 50% మంది రైతులకు రుణమాఫీ కాలేదు. నిజామాబాద్ జిల్లాలో రుణమాఫీ పరిస్థితి మరింత దారుణంగా ఉంది. నిన్న రెండు ముఖ్యమైన ప్రశ్నలు ఉండేవి. హెచ్ఎండీఏ భూములు తాకట్టు పెట్టి అప్పు తెచ్చిన విషయం. జీహెచ్ఎంసీ, హెచ్ఎండబ్ల్యూఎస్ నుంచీ అప్పులు తెచ్చిన విషయం. ఇవి ప్రభుత్వానికి ఇబ్బందికరంగా మారుతాయని ఈరోజు ప్రశ్నోత్తరాలను రద్దు చేశారు. ఎంఐఎం వారి ప్రశ్న కూడా ఒకటి ఉండేది.మా మూడవ ప్రశ్న "యాసంగి పంటలు ఎండిపోతున్నాయి" అనే అంశంపై మా కేటీఆర్ ప్రశ్న ఉండేది. ప్రాజెక్టుల కింద పంటలు ఎండిపోతున్నాయి అంటే ఇది మా ప్రభుత్వ బాధ్యత అని నిన్నే నీటిపారుదల శాఖ అంగీకరించింది. అయితే దేవాదుల కింద వందల ఎకరాల పంటలు ఎండిపోయాయి. ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా ప్రాజెక్టులలో నీళ్లు లేవు. లక్షల ఎకరాల్లో పంటలు ఎండిపోతున్నాయి. మూడవ ప్రశ్న వరి ధాన్యం కొనుగోలు పై మా పల్లా రాజేశ్వర్ రెడ్డిది ఉండేది. వరంగల్ జిల్లాలో లక్షల ఎకరాల్లో పంటలు ఎండిపోతున్నాయి. పాలమూరు జిల్లాలో పంటలు ఎండిపోతున్నాయి. మల్లన్న సాగర్‌లో నీళ్లు ఉన్నా, రైతులకు నీళ్లు ఇవ్వడం లేదు. శాసన సభ వ్యవహారల మంత్రిని అడుగుతున్నా, ప్రశ్నోత్తరాలను ఎందుకు రద్దు చేశారు? ప్రభుత్వం మా ప్రశ్నలకు సమాధానం చెప్పలేక హడావిడిగా ప్రశ్నోత్తరాలను రద్దు చేసింది.

స్పీకర్‌తో నిన్ననే ఫోన్‌లో మాట్లాడాను. హడావుడిగా చేసి కోశన్ హావర్ లేకుండా చేశారు. ప్రశ్నలకు సమాధానం చెప్పలేక ఇలా రద్దు చేయడం ఏంటి? ప్రశ్నోత్తరాలు నిర్వహించడం తప్పనిసరి. ఒకవేళ జీరో అవర్ పెట్టకపోయినా, కచ్చితంగా కోశన్ హావర్ పెట్టాల్సిందే అని హరీష్ రావు అన్నారు.

### అప్పుడు జగన్ చేసిన తప్పే

# ఇప్పుడు చంద్రబాబు చేస్తున్నారు

అమరావతి (ప్రశ్న న్యూస్) ఇటీవల ఏపీలోని కూటమి ప్రభుత్వం వైఎస్సార్ జిల్లా పేరును తిరిగి వైఎస్సార్ కడప జిల్లాగా మార్చడం, కృష్ణా జిల్లా తాడిగడప మున్సిపాలిటీకి వైఎస్సార్ పేరును తొలగించడం తెలిసిందే. దీనిపై ఏపీ కాంగ్రెస్ చీఫ్ వైఎస్ షర్మిల తీవ్ర స్థాయిలో స్పందించారు. సీఎం చంద్రబాబు తీరు అత్త మీద కోపం దుత్త మీద చూపినట్టుగా ఉందని విమర్శించారు. అప్పుడు జగన్ చేసిన తప్పే నేడు చంద్రబాబు చేస్తున్నారని మండిపడ్డారు. జగన్ అధికారంలో ఉండగా స్వర్గీయ ఎన్టీఆర్ పేరు మార్చి వైసీపీ ప్రభుత్వం అభిమానుల మనోభావాలు దెబ్బతినేలా చేస్తే ఇప్పుడు కూటమి ప్రభుత్వం మహానేత వైఎస్సార్ పేరు చెరిపి ప్రతీకారం తీర్చుకుంటోందని ఆరోపించారు. తద్వారా చంద్రబాబు ప్రభుత్వం కోట్లాది మంది తెలుగు ప్రజల హృదయాలను గాయపరిచిందని తెలిపారు."వైఎస్సార్ జిల్లాను తిరిగి వైఎస్సార్ కడప జిల్లా పేరుతో సవరించడంలో అభ్యంతరం లేకపోయినా కృష్ణా జిల్లా తాడిగడప మున్సిపాలిటీకి వైఎస్సార్ పేరును తీసెయ్యడాన్ని ఖండిస్తున్నాం. వైఎస్సార్ అంటే ఎందుకింత కక్ష అని అడుగుతున్నాం. వైఎస్సార్ జిల్లాలో తిరిగి కడప పేరు చేర్చినప్పుడు విజయవాడ కేంద్రంగా ఉన్న ఎన్టీఆర్ జిల్లాకు ఎన్టీఆర్ విజయవాడ అనో లేక పాత కృష్ణ జిల్లాకు ఎన్టీఆర్ కృష్ణా జిల్లాగా పేరు ఎందుకు మార్చలేదు? అని ప్రశ్నిస్తున్నాం.డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి. దేశంలోనే సంక్షేమ పథకాలకు ఆద్యుడు. ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన గొప్ప నేత. ఆరోగ్య శ్రీ, ఫీజు రీయింబర్స్ మెంట్, జలయజ్ఞం, ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇళ్లు, పెన్షన్లు లాంటి ప్రజాకర్షక పథకాలకు రూపశిల్పి మహానేత వైఎస్సార్. తెలుగు వారు తమ గుండెల్లో గుడి కట్టుకొని, ఇంట్లో దేవుడి ఫోటోల పక్కన వైఎస్సార్ ఫోటో పెట్టుకొని పూజిస్తున్న గొప్ప నేతకు రాజకీయాలు ఆపాదించడం సరైంది కాదు. ఇది ఆయనకు ఇచ్చే గౌరవం అంతకన్నా కాదు. వైఎస్సార్ అనే పేరు ప్రజల ఆస్తి. ఆయన ఏ ఒక్కరి సొత్తు కాదు. వైఎస్సార్ తెలుగు వారి సొత్తు" అని షర్మిల స్పష్టం చేశారు.

# ప్రాణం ఉన్న శివలింగ క్షేత్రం

# ప్రపంచంలో ఇదొక్కటే - శ్రీకాళహస్తి ఆలయం









శ్రీకాళహస్తి ఆలయం, పంచభూత స్థలాలలో ఒకటైన వాయు లింగానికి గాలి లింగం ప్రసిద్ధి చెందింది, ఇది గాలిని సూచిస్తుంది. ఈ ఆలయాన్ని రాహు-కేతు క్షేత్రంగా, దక్షిణ కైలాసంగా పరిగణిస్తారు. లోపలి ఆలయం 5వ శతాబ్దంలో నిర్మించబడింది. బయటి ఆలయం 11వ శతాబ్దంలో రాజేంద్ర చోళ తరువాత చోళ రాజులు, విజయనగర రాజులచే నిర్మించబడింది. వాయు రూపంలో శివుడు కాళహస్తీశ్వరుడుగా పూజింపబడతాడు. ఈ పట్టణం స్వర్ణముఖి నదికి తూర్పు ఒడ్డున ఉంది. ఇది దక్షిణ భారతదేశంలోనే ప్రాచీనమైన మరియు పంచభూతలింగము లలో నాల్గవ దైన వాయు లింగము గల గొప్ప శైవ పుణ్యక్షేత్రము. ఇక్కడ రెండు దీపాలలో ఒకటి ఎప్పుడూ గాలికి కదులుతూ ఉంటుంది, మరొకటి ఎల్లప్పుడు నిశ్చలముగా ఉంటుంది. ఇక్కడ ఉండే కళ్ళు చెదిరే మూడు గోపురాలు ప్రాచీన భారతీయ వాస్తు కళకు నిదర్శనాలుగా,విశ్వబ్రాహ్మణ శిల్పాచార్యుల యొక్క పనితనానికి కాణాచిగా నిలుస్తాయి. వీటిలో ఎత్తైన గాలి గోపురం శ్రీకృష్ణదేవరాయల కాలంలో నిర్మించబడింది. బాగా పెద్దదిగా కనిపించే వెయ్యి కాళ్ళ మంటపం కూడా ప్రధాన ఆకర్షణే. కళంకారీ కళకు కాళహస్తి పుట్టినిల్లు. సువర్ణముఖీ నదీ తీరమున వెలసిన ఈ స్వామి శ్రీకాళహస్తీశ్వరుడు. స్వయంభువు లింగము, లింగమునకెదురుగా వున్న దీపము లింగము నుండి వచ్చు గాలికి రెపరెపలాడును. శ్రీకాళహస్తిని 'దక్షిణకాశీ ' అని అంటారు. ఇక్కడి అమ్మవారు జ్ఞానప్రసూనాంబ , అంబాత్రయములలో ఒకరు. శివలింగము ఇక్కడ వర్తులాకారము వలె గాక చతురస్రముగ వుంటుంది. స్థల పురాణాల ప్రకారం ఇది బ్రహ్మకు జ్ఞానమును ప్రసాదించిన ప్రదేశం. వశిష్ఠుడు, సాలెపురుగు, పాము, ఏనుగు, బోయడు అయిన తిన్నడు కన్నప్ప,వేశ్య కన్యలు, యాదవ రాజు, శ్రీ కాళహస్తీశ్వర మాహాత్మం వ్రాసిన దూర్జటి వంటి వారి కథలు ఈ క్షేత్ర మహాత్మ్యంతో పెనవేసుకొని ఉన్నాయి. కన్నప్ప అనే వేటగాడు నిత్యం స్వామిని కొలుస్తుండేవాడు .అతని భక్తిని పరీక్షించడానికి స్వామి ఒకరోజు తన కంటినుండి నెత్తురు కార్చేడట. వెంటనే కన్నప్ప తన కన్ను పీకి స్వామి కంటికి అమర్చాడట. అప్పుడు స్వామి రెండవకంటి నుండి కూడ నెత్తురు కారటం మొదలయింది. భక్తుడైన కన్నప్ప సందేహించకుండా తన రెండవకన్ను కూడా పీకి స్వామికి అమర్చాడు. స్వామి ప్రత్యక్షమై భక్తుడైన కన్నప్పని కరుణించి ముక్తి ప్రసాదించాడు.

ఈ దేవాలయము చాలా పెద్దది, పై కప్పుపై రంగులతో చిత్రించిన అనేకములయిన చిత్రములు వున్నాయి. మణికుండేశ్వరాఖ్య అనే మందిరమువున్నది. కాశీ క్షేత్రములో వలె ఇక్కడ చనిపోయే వారికి పరమశివుడు ఓంకార మంత్రమును, తారకమంత్రమును ఉపదేశించి మోక్షము ఇచ్చునని భక్తుల నమ్మకము. దేవాలయ ప్రాంతములోనే పాతాళ విఘ్నేశ్వరాలయము కలదు. దేవాలయమునకు సమీపములోగల కొండపై భక్త కన్నప్పకి చిన్న ఆలయము నిర్మించారు. శ్రీకాళహస్తీశ్వరాలయము రాజగోపురము యొక్క సింహద్వారము దక్షిణాభిముఖము. స్వామి వారు ఉత్తరాభిముఖులై వుంటారు. ఆదిశంకరులు ఇక్కడ శ్రీ చక్రము స్థాపించారు. ఈ క్షేత్రమునకు గల ఇతర నామములు దక్షిణకైలాసమనియు, సత్య మహా భాస్కరక్షేత్రమనియు , సద్యోముక్తిక్షేత్రమనియు, శివానందైక నిలయమనియు పేర్కొనటం జరిగింది..ఆలయానికి ఆనుకుని ఉన్న కొండ రాళ్ళపై పల్లవుల శైలిలో చెక్కబడిన శిల్పాలను గమనించవచ్చు. తరువాత చోళులు పదకొండవ శతాబ్దంలో పల్లవులు నిర్మించిన పాత దేవాలయాన్ని మెరుగు పరచడం జరిగింది. ఒకటవ కులోత్తుంగ చోళుడు ప్రవేశ ద్వారం వద్దగల దక్షిణ గాలి గోపురాన్ని నిర్మించాడు. మూడవ కులోత్తుంగ చోళుడు ఇతర ఆలయాల్ని నిర్మించాడు.

క్రీస్తుశకం 12వ శతాబ్దానికి చెందిన వీరనరసింహ యాదవరాయ అనే రాజు ప్రస్తుతం ఉన్న ప్రాకారాలను మరియు నాలుగు ద్వారాలను కలిపే గోపురాలను నిర్మించాడు. క్రీస్తుశకం 1516 విజయనగర సామ్రాజ్యాధీశుడైనశ్రీకృష్ణదేవరాయల రాతిపై చెక్కించిన రచనల ఆధారంగా ఆయన వంద స్థంభాలు కలిగిన మంటపం మరియు అన్నింటికన్నా తూర్పు పడమర దిక్కుల వైపుకు ఉన్న ఎత్తైన గాలిగోపురం నిర్మించినట్లు తెలుస్తోంది. ఈ గోపురాన్ని 1516 వ సంవత్సరంలో గజపతులపై విజయానికి సూచనగా నిర్మించినట్లు తెలియజేస్తుంది. ప్రాణం ఉన్న శివలింగ క్షేత్రం ప్రపంచంలో ఇదొక్కటే – శ్రీకాళహస్తి ఆలయం భారతదేశంలోని పంచభూత లింగాలలో ఒకటిగా ప్రసిద్ధి చెందిన వాయులింగం ఒకటి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే ఉంది. ఈ క్షేత్రంలో పరమేశ్వరుడు స్వయంగా కొలువుదీరి ఉంటాడని, దీనికి నిదర్శనం ఈ లింగానికి ప్రాణం ఉండడమే అని అంటారు. సృష్టి స్థితి లయ కారకుడైన పరమేశ్వరుడికి అఖండ భారతదేశంలో అనేక దేవాలయాలు ఉన్నాయి. ఒక్కో క్షేత్రంలో శివలింగానికి ఒక్కో ప్రాముఖ్యత ఉంటుంది. వీటన్నింటిలో ద్వాదశ జ్యోతిర్లింగాల్లో ఒకటైన కాశీ క్షేత్రానికి, అక్కడ లింగ రూపంలో కొలువైన విశ్వనాథున్ని అత్యంత మహిమాన్వితంగా భావిస్తారు. కానీ ఆ క్షేత్రం కంటే కూడా మహిమ గల ప్రదేశంగా ఓ క్షేత్రాన్ని భావిస్తారు. అదే దక్షిణ కైలాసంగా పిలువబడే శ్రీకాళహస్తి క్షేత్రం.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని తిరుపతి జిల్లాలో స్వర్ణముఖి నదికి తూర్పు ఒడ్డున శ్రీకాళహస్తి ఉంది. భారతదేశంలోనే అత్యంత ప్రాచీనమైన, పంచభూత లింగాలలో నాలుగవది అయిన వాయు లింగం ఇక్కడ పూజలందుకుంటుంది. అద్భుతమైన భారతీయ వాస్తు కళకు ఈ ఆలయ నిర్మాణ శైలి అద్దం పడుతుంది. శ్రీ కృష్ణ దేవరాయల కాలంలో నిర్మించిన గాలిగోపురం, చెక్కు చెదరని రీతిలో కనిపించే వెయ్యి కాళ్ల మండపాలు ఆలయంలో ప్రధాన ఆకర్షణలు. కళంకారీ కళకు శ్రీకాళహస్తి పెట్టింది పేరు.శ్రీకాళహస్తిలో గర్భగుడిలో కొలువై ఉన్న శివలింగానికి ఎన్నో ప్రత్యేకతలు ఉన్నాయి. ఈ శివ లింగాన్ని ప్రాణం గల శివలింగంగా భక్తులు విశ్వసిస్తారు. దీనికి ఓ ప్రత్యేక కారణం కూడా ఉంది. ఆలయం గర్భగుడిలో ఉండే అన్ని దీపాలు నిశ్చలంగా ఉన్నా శివలింగం ఎదురుగా ఉండే అఖండ జ్యోతి మాత్రం ఎప్పుడూ రెపరెపలాడుతూ ఉంటుంది. వాయు లింగంగా కొలువైన స్వామి వారి ఉచ్ఛ్వాశ నిశ్వాసల గాలి కారణంగా దీపం ఎల్లప్పుడూ రెపరెపలాడుతుందని నమ్ముతారు.అంతేకాకుండా ఈ శివలింగానికి మరో ప్రత్యేకత కూడా ఉంది. దేశంలోని అన్ని ప్రముఖ శైవ క్షేత్రాల్లో శివలింగానికి అర్చకులు అభిషేకాలు చేస్తుంటారు. కొన్ని చోట్ల భక్తులకు కూడా ఆ అవకాశం ఉంటుంది. కానీ ఇక్కడ శివలింగాన్ని మాత్రం అర్చకులతో సహా ఎవరూ కూడా తాకరు. ప్రాణ వాయులింగంగా పూజాలందుకునే ఈ లింగం తెల్లని వర్ణంలో ప్రకాశిస్తూ కనిపిస్తుంది. అందుచేత శ్రీకాళహస్తీశ్వరున్ని కర్పూర లింగం కూడా పిలుస్తారు. నవగ్రహ కవచంతో ఉండే ఈ శివలింగాన్ని ప్రతిరోజూ పచ్చ కర్పూరంతో అర్చకులు తాకకుండానే అభిషేకిస్తారు.శ్రీ అంటే సాలీడు, కాళము అంటే సర్పము, హస్తి అంటే ఏనుగు. ఈ మూడు మూగ జీవుల చేత పూజలందుకున్న కారణంగా ఈ క్షేత్రానికి శ్రీకాళహస్తి అని పేరు వచ్చినట్లు పురాణ కథనం. సాలెపురుగు, పాము, ఏనుగుల ఆత్మలను తనలో విలీనం చేసుకుని స్వామి స్వయంభువుగా ఇక్కడ కొలువై ఉన్నట్లు చెబుతారు. ఈ క్షేత్రానికి దక్షిణ కైలాసం, సద్యోముక్తిక్షేత్రం, శివానందైక నిలయం, సత్య మహా భాస్కర క్షేత్రం అనే వివిధ పేర్లు ఉన్నాయి. ఇక్కడ అమ్మవారు జ్ఞాన ప్రసూనాంబ తూర్పు ముఖంగా, స్వామి వారు శ్రీకాళహస్తీశ్వరుడు పశ్చిమాభిముఖంగా దర్శనం ఇస్తారు. గణపతి ఉత్తర దిక్కుగా, దక్షిణామూర్తి దక్షిణ దిక్కుగా ఉంటారు.ఈ ఆలయంలో తూర్పు ద్వారం గుండా ప్రవేశించి మొదట పాతాళ వినాయకుణ్ణి దర్శించుకుని తరువాత శ్రీకాళహస్తీశ్వరున్ని భక్తులు దర్శించుకుంటారు. పాతాళ గణపతితో పాటు ఈ క్షేత్రంలో వల్లభ గణపతి, మహాలక్ష్మి గణపతి, సహస్ర లింగేశ్వర దేవాలయాలు కూడా ఇక్కడ కనిపిస్తాయి. దేశంలోని అతిపురాతన క్షేత్రాల్లో ఒకటైన ఈ దేవాలయంలో నిర్మాణ శైలి నుంచి మూల విరాట్ వరకూ అడుగడుగునా ఆసక్తికర విషయాలు దాగి ఉన్నాయి.ఈ ఆలయంలో తూర్పు ద్వారం గుండా ప్రవేశించి మొదట పాతాళ వినాయకుణ్ణి దర్శించుకుని తరువాత శ్రీకాళహస్తీశ్వరున్ని భక్తులు దర్శించుకుంటారు. పాతాళ గణపతితో పాటు ఈ క్షేత్రంలో వల్లభ గణపతి, మహాలక్ష్మి గణపతి, సహస్ర లింగేశ్వర దేవాలయాలు కూడా ఇక్కడ కనిపిస్తాయి. దేశంలోని అతిపురాతన క్షేత్రాల్లో ఒకటైన ఈ దేవాలయంలో నిర్మాణ శైలి నుంచి మూల విరాట్ వరకూ అడుగడుగునా ఆసక్తికర విషయాలు దాగి ఉన్నాయి.ఈ ఆలయంలో తూర్పు ద్వారం గుండా ప్రవేశించి మొదట పాతాళ వినాయకుణ్ణి దర్శించుకుని తరువాత శ్రీకాళహస్తీశ్వరున్ని భక్తులు దర్శించుకుంటారు. పాతాళ గణపతితో పాటు ఈ క్షేత్రంలో వల్లభ గణపతి, మహాలక్ష్మి గణపతి, సహస్ర లింగేశ్వర దేవాలయాలు కూడా ఇక్కడ కనిపిస్తాయి. దేశంలోని అతిపురాతన క్షేత్రాల్లో ఒకటైన ఈ దేవాలయంలో నిర్మాణ శైలి నుంచి మూల విరాట్ వరకూ అడుగడుగునా ఆసక్తికర విషయాలు దాగి ఉన్నాయి.పరమేశ్వరుడికి మహా భక్తులైన రోమస మహర్షి, ధూర్జటిల దేహాలను కూడా శ్రీకాళహస్తీశ్వర ఆలయంలో సమాధి చేశారు. ఆలయం రాజద్వారం దాటే గడప కింద వారి దేహాలను ఉంచారు. వేశ్య కన్యలు, యాదవరాజు, వశిష్టుడు ఇలా ఎన్నో కథలు ఈ క్షేత్ర మహత్యంతో పెనవేసుకుని ఉన్నాయి.శ్రీకాళహస్తి క్షేత్రం అనగానే మొట్ట మొదటి గుర్తొచ్చేది రాహు కేతు శాంతి పూజలు. శ్రీకాళహస్తీశ్వరుడి ఉండే నవగ్రహ కవచం ద్వారా రాహు కేతువులతో పాటు గ్రహాలన్నీ పరమేశ్వరుడి అదుపులో ఉంటాయని నమ్ముతారు. ఇక జ్ఞానప్రసూనాంబ అమ్మవారికి కూడా కేతువు వడ్డానంగా ఉంటాడు. అందువల్ల ఈ క్షేత్రంలో రాహు కేతు శాంతి పూజలను ప్రముఖంగా నిర్వహిస్తుంటారు. ఆలయంలో జరిగే ఈ శాంతి పూజల్లో ఒకే సారి వందల సంఖ్యలో ప్రజలు పాల్గొంటారు.సాధారణంగా శైవ క్షేత్రాల్లో నవగ్రహ మండపం విడిగా ఉంటుంది. కానీ ఇక్కడ నవగ్రహాలన్నీ కాకుండా కేవలం శనీశ్వరుడికి మాత్రమే మండపం ఉంటుంది. శని త్రయోదశి రోజున ఇక్కడ శనీశ్వరుడికి చేసే అభిషేకాన్ని తిలకించేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో వస్తుంటారు. శ్రీకాళహస్తిలోని సుబ్రహ్మణ్యేశ్వరస్వామికి ఓ ప్రత్యేకత ఉంది. ఇక్కడ సుబ్రహ్మణ్యేశ్వర స్వామిని వల్లీదేవసేన సమేత చెంగల్వ రాయునిగా కొలుస్తారు. ఇక్కడ తప్ప దేశంలో మరెక్కడా సుబ్రహ్మణ్యేశ్వరుడికి ఈ పేరు ఉండదు.అదే విధంగా ఆలయంలో ఉండే మరో ప్రధాన ఆకర్షణ సహస్ర నామ మండపం. శ్రీకాళహస్తి ఆలయంలో ఎక్కడా ఆకాశం కనిపించదు. కానీ ఈ మండపంలో ప్రత్యేకంగా కేటాయించిన గుర్తుల వద్ద నిలబడి చూస్తే స్వామి వారి శిఖరం, అమ్మవారి శిఖరం, భక్త కన్నప్ప ఆలయ శిఖరాలు స్పష్టంగా కనిపిస్తాయి. ఈ మండపంలో ధర్మరాజు, యమధర్మరాజు, చిత్ర గుప్తుడులు ప్రతిష్ఠించిన శివలింగాలు కూడా కనిపిస్తాయి.ఇలా ఎన్నో ప్రత్యేకతలు, విశిష్టతలతో శ్రీకాళహస్తి క్షేత్రం ఆధ్యాత్మిక, పర్యాటక గమ్యస్థానంగా మారింది. ఈ క్షేత్రాన్ని ఒక్క సారి సందర్శించిన వారి మళ్లీ మళ్లీ సందర్శించేందుకు ఉత్సాహం చూపిస్తుంటారు.

**(శ్రీకాళహస్తి, ప్రజా ప్రశ్న ప్రతినిధి)**

# జగిత్యాల ప్రైవేట్ ఆసుపత్రుల ట్రేడ్ లైసెన్స్

# రెన్యువల్ లేకుంటే చట్ట పరమైన చర్యలు

**- మున్సిపల్ కమిషనర్ చిరంజీవి తెలంగాణ మునిసిపాలిటి చట్టం 2019 నిక్కచ్చిగా అమలు**

**- ఇండియన్ మెడికల్ అసోసియేషన్,జగిత్యాల అధ్యక్షునికి, మున్సిపల్ కమిషనర్ లేఖ**

**- ప్రైవేట్ ఆసుపత్రులకు మునిసిపల్ నోటిస్**

**- ఏమైనా తప్పుడు సమాచారము సమర్పించి ఉంటే అట్టి తప్పుడు సమాచారమును మోఖపై సవరించి (25) రెట్ల అపరాద రుసుం ఆన్లైన్ ద్వారా వసూలు చేయబడును**




జగిత్యాల బ్యూరో (ప్రశ్న న్యూస్) జగిత్యాల పట్టణములో నిర్వహిస్తున్న ప్రైవేట్ ఆసుపత్రులకు సంబంధించి, జగిత్యాల పురపాలక సంఘ కార్యాలయ ద్వారా గతములో ట్రేడ్ లైసెన్స్ ఆన్లైన్ ద్వారా పొందిన వారు, అ తదుపరి అట్టి ట్రేడ్ లైసెన్స్ రెన్యువల్ లేకుండా ఆసుపత్రులు నిర్వహించుచున్న దానికి ఫీజు బాకాయిలు చెల్లించవలిసి ఉన్నది అని మున్సిపల్ కమిషనర్ తెలిపారు. అంతే కాకుండా ట్రేడ్ లైసెన్స్ పొందుటకు ఆన్లైన్ ద్వారా సమర్పించిన సమాచారములో ఏమైనా తప్పుడు సమాచారము సమర్పించి ఉంటే తెలంగాణ మునిసిపాలిటి చట్టం – 2019, జి.ఓ.ఎం.ఎస్. నెం. 147 మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ %డ% అర్బన్ డెవలప్ మెంట్ (ఎం.ఏ) డిపార్ట్మెంట్ ప్రకారం అట్టి తప్పుడు సమాచారమును మోఖపై సవరించి (25) రెట్ల అపరాద రుసుం ఆన్లైన్ ద్వారా వసూలు చేయబడును అని తెలిపారు.కాబట్టి ట్రేడ్ లైసెన్స్, పురపాలక సంఘ కార్యాలయ రెన్యువల్ లేకుండా,తప్పుడు సమాచారముతో ఆసుపత్రి నిర్వహించడం తెలంగాణ మునిసిపాలిటి చట్టం 2019 ప్రకారము నేరము. కావున ప్రైవేట్ ఆసుపత్రులు నిర్వహిస్తున్న ప్రతి ఒక్కరు తప్పకుండా ట్రేడ్ లైసెన్స్ రెన్యువల్ చేయించుకొనవలెనని మునిసిపల్ కమిషనర్ తెలిపారు. (ఈ ప్రక్రియ మొత్తము ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఆన్ లైన్ ద్వారా నిర్ణయించబడి యుండును).

కావున ఈ నోటిస్ ముట్టిన (3) రోజులలో జగిత్యాల పట్టణములో ఇండియా మెడికల్ అసోసియేషన్, జగిత్యాల యందు సభ్యత్వము గల ప్రైవేట్ ఆసుపత్రులు నిర్వహిస్తున్న వారు ఈదిగువ తెలిపిన ధ్రువపత్రములు తప్పుడు సమాచారము లేకుండా ఆన్ లైన్ యందు సమర్పించి ట్రేడ్ లైసెన్స్ రెన్యువల్ చేయించుకొనగలరని లేని యెడల తెలంగాణ మునిసిపాలిటి చట్టం 2019 ప్రకారము చట్ట పరమైన చర్యలు తీసుకొనబడునని మునిసిపల్ కమిషనర్ తెలిపారు.

సమాచార నిమిత్తం జిల్లా కలెక్టర్,అదనపు కలెక్టర్, (స్థానిక సంస్థలు) సమర్పించనైనది అని తెలిపారు.

సమాచారం,తగు చర్యల నిమిత్తంజిల్లా వైద్య ఆరోగ్య శాఖా అధికారి సమర్పించనైనదని తెలిపారు.

### జతపరచవలసిన పత్రాలు:

1) ఆసుపత్రుల అద్దెకు / లీజుకు తీసుకున్నట్టయితే అట్టి ఆసుపత్రుల లీజు డీడ్ (ఒప్పంద పత్రం) 2) అట్టి ఆసుపత్రుల కు సంబందించిన ఆస్తి పన్ను, నీటి బిల్లుల చెల్లింపు జిరాక్స్ కాపి.
3) ఆసుపత్రుల పేరుతో సంబందించిన ఫోటో
4) ఆసుపత్రుల లీజుదారుకు సంబందించిన ఆధార్ కార్డు జిరాక్స్ కాపి.
5) మీ ఆసుపత్రుల యొక్క పొడవు వెడల్పు కొలతలు.

తెలంగాణలో ఆసుపత్రిని నడపడానికి ట్రేడ్ లైసెన్స్ అవసరం ఎందుకంటే
...

తెలంగాణలో ఆసుపత్రిని నడపడానికి ట్రేడ్ లైసెన్స్ అవసరం. ఇది మున్సిపాలిటీ ద్వారా జారీ చేయబడుతుంది.
ఇది వ్యాపారాన్ని నిర్వహించడానికి అనుమతినిస్తుంది, ముఖ్యంగా ప్రజల ఆరోగ్యంపై ప్రభావం చూపే సేవల కోసం.
తెలంగాణలో ఆసుపత్రికి ట్రేడ్ లైసెన్స్ అవసరం ఎందుకు?

### వ్యాపారాన్ని నిర్వహించడానికి అనుమతి:

ట్రేడ్ లైసెన్స్ ఆసుపత్రిని ఒక వ్యాపారంగా నిర్వహించడానికి అనుమతిస్తుంది.

### ప్రజల ఆరోగ్యంపై ప్రభావం:

ఆసుపత్రులు ప్రజల ఆరోగ్యంపై ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా ప్రభావం చూపే సేవలలో నిమగ్నమై ఉంటాయి, కాబట్టి లైసెన్స్ అవసరం.

### చట్టపరమైన అవసరం:

తెలంగాణలో ఆసుపత్రులు మరియు ఇతర ఆరోగ్య సంబంధిత వ్యాపారాలు ట్రేడ్ లైసెన్స్ లేకుండా పనిచేయడం చట్టవిరుద్ధం.
లైసెన్స్ ఎలా పొందాలి?

### మున్సిపాలిటీకి దరఖాస్తు చేయాలి:

ఆసుపత్రిని నడపడానికి ట్రేడ్ లైసెన్స్ కోసం మున్సిపాలిటీకి దరఖాస్తు చేయాలి.

### కావలసిన పత్రాలు:

దరఖాస్తుతో పాటు, ఆసుపత్రి పేరు, చిరునామా, యజమాని పేరు, వ్యాపార రకం మొదలైన సమాచారాన్ని సమర్పించాలి.

### ఫీజు చెల్లించండి:

లైసెన్స్ కోసం నిర్ణీతమైన ఫీజును చెల్లించాలి.

### తనిఖీ మరియు అనుమతి:

మున్సిపాలిటీ అధికారులు ఆసుపత్రిని తనిఖీ చేసి, అవసరమైన అనుమతులు పొందిన తర్వాత లైసెన్స్ జారీ చేస్తారు.

### తెలంగాణలో ట్రేడ్ లైసెన్స్ గురించి మరికొన్ని విషయాలు:




ఆన్లైన్ ద్వారా దరఖాస్తు: కొన్ని మున్సిపాలిటీలు ఆన్లైన్ ద్వారా ట్రేడ్ లైసెన్స్ కోసం దరఖాస్తులను స్వీకరిస్తున్నాయి.

### ప్రతి సంవత్సరం రెన్యువల్:

ట్రేడ్ లైసెన్స్ ప్రతి సంవత్సరం రెన్యువల్ చేయాలి.

# బీసీ రిజర్వేషన్లు పెంచిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుంది

- కాంగ్రెస్ పార్టీ రూరల్ మండలాధ్యక్షులు : వకులాభరణం శ్రీనివాస్



వేములవాడ,(ప్రశ్న న్యూస్) బీసీ రిజర్వేషన్లు 42 శాతం పెంచడం పట్ల వేములవాడ రూరల్ మండలం నూకలమర్రి గ్రామంలో రూరల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వకులాభారణం శ్రీనివాస్ ఆధ్వర్యంలో శ్రేణులు ఘనంగా సంబరాలు నిర్వహించారు. బీసీ రిజర్వేషన్లు 42 శాతం పెంచుతూ అసెంబ్లీలో మంగళవారం బిల్లు పెట్టడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ వేములవాడ రూరల్ మండలం నూకలమర్రి గ్రామంలో రూరల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వకుళాభరణం శ్రీనివాస్ ఆధ్వర్యంలో సీఎం,మంత్రుల, ఎమ్మెల్యే ,ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించి టపాసులు కాల్చి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వకులాభారణం శ్రీనివాస్ మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం బీసీలకు 22 శాతం రిజర్వేషన్ ఉన్న దాన్ని 42 శాతం పెంచడం జరిగిందని అన్నారు. అలాగే కేంద్రం కూడా బీసీ రిజర్వేషన్ కు మద్దతు తెలపాలని కోరారు. బీసీ రిజర్వేషన్ శాతాన్ని పెంచడంలో సహకరించిన సీఎం రేవంత్ రెడ్డికి,మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రోండి రాజు, మాజీ ఎంపీపీ రంగు వెంకటేష్,మాజీ సర్పంచులు సోమినేని కరుణాకర్, పిట్టల వెంకటేష్, ఓబీసీ సెల్ అధ్యక్షులు వంగపల్లి మల్లేశం, గ్రామ శాఖ అధ్యక్షులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాలకుర్తి పరశురాం, రూరల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రోమాల ప్రవీణ్, రూరల్ ఎస్ఎస్ఎల్ అధ్యక్షులు నేదురి రమేష్, ఎర్య నాయక్ ,గ్రామ శాఖ అధ్యక్షులు జాగిరి సురేష్, రాధాకృష్ణ, గుడిసె శంకర్,సల్ల సురేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, రాజా గౌడ్ రోమాల భక్కయ్య ,రాజా నాయక్ మేడుదుల పర్శరం , నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఓటరు నమోదు సమావేశంలో పాల్గొన్న టిడిపి నేత పొలాస నరేందర్



వేములవాడ,(ప్రశ్న న్యూస్) వేములవాడ అసెంబ్లీ నియోజకవర్గానికి చెందిన ఓటర్స్ నమోదు కార్యక్రమంపై మంగళవారం వేములవాడ అర్బన్ తహశీల్దార్ కార్యాలయంలో,వేములవాడ రెవెన్యూ డివిజనల్ అధికారి రాజేశ్వర్,నియోజకవర్గానికి చెందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ రాజేశ్వర్ మాట్లాడుతూ,కొత్త ఓటర్ నమోదు కార్యక్రమం నిరంతరం కొనసాగుతుందని,కొత్తగా ఓటరు నమోదు చేసుకునేవారు,తప్పుల సవరణ చేసుకునే వారు,డబుల్ ఓటర్ నమోదు సవరణ చేసుకునేవారు,స్థల మార్పిడి చేసుకునే వారు,చనిపోయిన వారి ఓటు తొలగింపుకు సంబంధించిన ఫామ్ -6, ఫామ్ -7,ఫామ్ -8 ఫారాలు ఉపయోగించాల్సి ఉంటుందని,ఆన్లైన్ ద్వారా నమోదు చేసుకోవచ్చునని ఆర్డీఓ వెల్లడించారు. 18 సంవత్సరాలు పైబడిన వారు తప్పని సరిగా ఓటరుగా నమోదు చేసుకోవాలని,ప్రతి ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆర్డీఓ వెల్లడించినట్లు టిడిపి నేత పొలాస నరేందర్ తెలిపారు. ఈ సమావేశంలో వివిధ రాజకీయ పార్టీలు కాంగ్రెస్, బీ.ఆర్.ఎస్, టిడిపి కి చెందిన నేతలు పొలాస నరేందర్, మైలారం రాము,చింతలకోటి రామస్వామి గౌడ్ లతో పాటుగా వేములవాడ మండల తహశీల్దార్ మహేష్ కుమార్ ,ఎన్నికల సీనియర్ అసిస్టెంట్ అబ్దుల్ రహీమ్ పాల్గొన్నారు.

# బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ హర్షణీయం

- ఆమోదం తెలిపిన శాసనసభకు ప్రత్యేక కృతజ్ఞతలు
- బీసీ సాధికారత సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లాధ్యక్షులు : పొలాస నరేందర్



వేములవాడ,(ప్రశ్న న్యూస్) తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో బీసీ రిజర్వేషన్ల శాతాన్ని పెంచుతూ ఆమోదం తెలపడం హర్షణీయమని, ఆమోదించడానికి కృషి చేసిన తెలంగాణ రాష్ట్ర శాసనసభకు బీసీ సాధికారత సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు పొలాస నరేందర్ మంగళవారం ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ ఒక ప్రకటన విడుదల చేశారు. బీసీ రిజర్వేషన్ల బిల్లు ఆమోదంతో సరిపెట్టకుండా చట్ట బద్ధమైన రిజర్వేషన్లు కల్పించాలని,బీసీ రిజర్వేషన్ల అమలులో శాస్త్రీయ పద్ధతి పాటించాలని,బీసీలకు స్థానిక సంస్థల్లో,విద్యలో, ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించుటకు రాష్ట్ర ప్రభుత్వం సోమవారం జరిగిన అసెంబ్లీ సమావేశాలలో ప్రవేశపెట్టిన బిల్లును ఏకగ్రీవంగా ఆమోదం తెలిపిన శాసనసభకు ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీసీ సాధికారిత సంఘం అధ్యక్షులు పొలాస నరేందర్ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు అయన విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు.

# కార్మికుల సమస్యల పరిష్కారనికి కృషి

- ఐఎన్టియుసి ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మురహరి బుద్ధారం
- కమిటీ లను బలోపేతం చేద్దాం: బత్తిని సుమన్ గౌడ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి
- మండల ప్రజలకు ఎల్ల వేళల అందుబాటులో ఉంటాం: మణికంఠ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్
- రాష్ట్ర వ్యాప్తంగా ఐఎన్టియుసి ఫెడరేషన్ కమిటిల ఎన్నిక





మెదక్ (ప్రశ్న న్యూస్)తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వివిధ పరిశ్రమలలో పనిచేస్తున్న సంఘటిత ఆసంఘటిత కార్మికుల సమస్య పరిష్కారనికి తనవంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని ఐఎన్టియుసి ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మురహరి బుద్ధారం తెలిపారు. మెదక్ జిల్లా నర్సాపూర్ నియోజకవర్గం మసాయి పేటాలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధిగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ఏ కార్మికుడికి అన్యాయం జరిగినా వెంటనే స్పందించి వారి సమస్య పరిష్కారం కోసం కృషి చేయాలని,ఎప్పుడైతే ప్రజల సమస్యల పరిష్కారం కోసం కార్మిక సంఘం పని చేస్తుందో అక్కడ సంఘం బలోపేతం అవుతుందని ఆ మార్గంలో ఏ నాయకుడు పనిచేస్తాడో వారికి ప్రజా బలం ఎల్లవేళలా ఉంటుందని అన్నారు. అదేవిధంగా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మణికంఠ మాట్లాడుతూ సంఘ నిర్మాణమే మనకు బలమైన శక్తి అని కావున ఐక్యతను పెంచాలని అన్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్తిని సుమన్ గౌడ్ మాట్లాడుతూ గ్రామ స్థాయి నుండి ఐఎన్టియుసి పెడరేషన్ కమిటీ లను బలోపేతం చేయవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కమిటీల ఏర్పాటుకు కార్మిక సోదరులు ప్రతిఒక్కరు కృషి చేయాలని సూచించారు. అనంతరం వారి ఆధ్వర్యంలో ఐఎన్టియుసి ఫెడరేషన్ మండల కమిటీని ఏర్పాటు చేయటం జరిగింది. మసాయిపేట మండల అధ్యక్షునిగా యెషం బాలేష్ యాదవ్, ఉపాధ్యక్షునిగా దొంతి శంకర్, పత్తి నరేష్ లను కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐఎన్టియుసి ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు రాజశేఖర్ గౌడ్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీకాంత్ నాగిరెడ్డి, మాజీ ఎంపీటీసీ లు వీరన్న గారి కృష్ణారెడ్డి, చెరుకు సిద్ధిరములు గౌడ్, మండలం,గ్రామాల మాజీ సర్పంచ్ లు గ్రామ అధ్యక్షులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బయో వేస్ట్ వ్యర్థాల చట్టం 2016 ఉల్లంఘనకు, శ్రీలలిత కిడ్నీ కేర్ మల్టీ స్పెషలిటీ ఆసుపత్రి పై రూ. 5000 జరిమానా.?

- ప్రజారోగ్యాన్ని పర్యావరణాన్ని దృష్టిలో ఉంచుకొని
- మున్సిపల్ కమిషనర్ చిరంజీవి
- పర్యావరణ (రక్షణ) చట్టం, 1986 ప్రకారం శిక్షలు





జగిత్యాల బ్యూరో (ప్రశ్న న్యూస్ క్రైమ్)జగిత్యాల బైపాస్ రోడ్డులో గల శ్రీలలిత కిడ్నీ కేర్ మల్టీ స్పెషలిటీ హాస్పిటల్ యాజమాన్యం, హాస్పిటల్ బయో వేస్ట్ వ్యర్థాలు తీసుకొని వచ్చి రోడ్డు ప్రక్క ఉన్న కెనాల్ పై పారవేయడం తో విషయం తెలుసుకున్న మున్సిపల్ కమిషనర్ చట్ట ప్రకారం రూ.5000 జరిమానా విధించారని తెలిపారు. బయోమెడికల్ వ్యర్థాల నిర్వహణకు సంబంధించిన నియమాలను ఉల్లంఘించినందుకు పర్యావరణ (రక్షణ) చట్టం, 1986 ప్రకారం శిక్షలు విధించవచ్చు.

**బయోమెడికల్ వ్యర్థాల నిర్వహణ నియమాలు..**

బయోమెడికల్ వ్యర్థాల నిర్వహణకు సంబంధించిన నియమాలను కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తుంది. బయోమెడికల్ వ్యర్థాల నిర్వహణ నియమాలు, 2016 డిసెంబర్ 31 నుండి అమల్లోకి వచ్చాయి.

ఈ నియమాలు ఆసుపత్రులు, నర్సింగ్ హెూమ్‌లు, క్లినిక్‌లు, డిస్పెన్సరీలు, వెటర్నరీ సంస్థలు, యానిమల్ హౌస్‌లు, పాథలాజికల్ లాబొరేటరీలు, బ్లడ్ బ్యాంక్‌లు వంటి వాటికి వర్తిస్తాయి.

**బయోమెడికల్ వేస్ట్ మేనేజ్‌మెంట్ నియమాలు:**

బయోమెడికల్ వ్యర్థాలను సరిగ్గా నిర్వహించడం. ప్రజారోగ్యం, పర్యావరణంపై ప్రమాదాలను నివారించడం. బయోమెడికల్ వ్యర్థాలను సురక్షితంగా నిల్వ చేయాలి,లైసెన్స్ ఉన్న వ్యక్తులు మాత్రమే వ్యర్థాలను సేకరించాలి. వ్యర్థాలను పర్యావరణానికి హాని కలగకుండా పారవేయాలి. బయోమెడికల్ వ్యర్థాలను ఉత్పత్తి చేసే ప్రతి ఒక్కరూ, వాటిని నిర్వహించే వారు, పారవేసే వారు ఈ నియమాలను పాటించాలి. వ్యర్థాల నిర్వహణకు సంబంధించిన ప్రాక్టీక్‌లను ఏర్పాటు చేయడం.

**బయోమెడికల్ వేస్ట్ మేనేజ్‌మెంట్ రూల్స్ 2016 ఉల్లంఘనానికి శిక్షలు:**

-కాలుష్య నియంత్రణ చట్టం కింద శిక్షలు విధించబడతాయి.
-జరిమానాలు విధించవచ్చు.
-వ్యర్థాలను నిర్వహించే ఆసుపత్రులను మూసివేయవచ్చు.

**బయోమెడికల్ వ్యర్థాల నిర్వహణ ఉద్దేశ్యం:**

ప్రజారోగ్యాన్ని మరియు పర్యావరణాన్ని కాపాడటానికి బయోమెడికల్ వ్యర్థాలను సరైన నిర్వహణ చాలా ముఖ్యమైనది. బయోమెడికల్ వ్యర్థాలను సక్రమంగా పారవేయకపోవడం వల్ల అంటు వ్యాధులు వ్యాప్తి చెందుతాయి, ఆరోగ్య సంరక్షణ కార్మికులకు, సాధారణ ప్రజలకు ప్రమాదం ఏర్పడుతుంది.

ప్రమాదకరమైన బయోమెడికల్ వ్యర్థాలకు గురికావడం వల్ల మానవ ఆరోగ్యానికి వ్యాధి లేదా గాయం కావచ్చు. వైద్య వ్యర్థాలను సరిగ్గా శుద్ధి చేయకపోవడం వల్ల %ఎ×ఎ%, హెపటైటిస్ %దీ, జ% అనేవి సాధారణంగా వ్యాపించే మూడు వైరస్‌లు. కలుషితమైన సిరంజిలు మరియు సూదుల నుండి వచ్చే గాయాల ద్వారా ఇవి వ్యాపిస్తాయి. నోసోకోమియల్ ఇన్ఫెక్షన్లు న్యుమోనియా, యూరినరీ ట్రాక్ట్ ఇన్ఫెక్షన్లు, జీర్ణశయాంతర ఇన్ఫెక్షన్లు వస్తాయి.

## ఫిట్నెస్ కోసం జిల్లా యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో

# స్విమ్మింగ్ పూల్ ప్రారంభోత్సవం

-జగిత్యాల జిల్లా లో ఆహ్లాదకర వాతావరణంలో పెద్ద స్విమ్మింగ్ పూల్
-మహిళలకు, పురుషులకు, పిల్లలకు వేరువేరుగా అన్ని హంగులతో
-స్విమ్మింగ్ నేర్పేందుకు నైపుణ్యం కలిగిన ప్రొఫెషనల్స్



జగిత్యాల బ్యూరో(ప్రశ్న న్యూస్) జగిత్యాల గొల్లపల్లి రోడ్డు లో గల కాలేజీ గ్రౌండ్ లో మంగళవారం నాడు జగిత్యాల జిల్లా యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో జి కె ఎన్ ఆర్ స్విమ్మింగ్ పూల్ ప్రారంభోత్సవం చేశారు. దీనికి ముఖ్య అతిథి జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి ఓరుగంటి రవిందర్ ప్రారంభించారు. స్విమ్మింగ్ పూల్ ఆహ్లాదకర వాతావరణంలో మహిళలకు, పురుషులకు, పిల్లలకు వేరువేరుగా అన్ని హంగులతో ఫిట్నెస్ కోసం ఏర్పాటు చేశామని స్విమ్మింగ్ పూల్ నిర్వాహకులు గంగిలి కృష్ణానంద్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ రాజ్ కుమార్,తదితురులు పాల్గొన్నారు.



## ఇసుక రవాణా స్థావరాలను సందర్శించిన రూరల్ తహశీల్దార్ సుజాత

**- అర్ధరాత్రి సైతం విధుల నిర్వహణ**






వేములవాడ,(ప్రశ్న న్యూస్) వేములవాడ రూరల్ మండలంలోని బొల్లారం, హన్మాజీపేట,లింగంపల్లి గ్రామాల్లోని మూలవాగు ప్రాంతాల నుండి కొందరు అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న నేపథ్యంలో సోమవారం రాత్రి 12 గంటల సమయంలో సైతం మైనింగ్ ఏడీ క్రాంతి కుమార్,రూరల్ ఏ. ఎస్సై,రూరల్ మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ లతో కలిసి క్షేత్రస్థాయిలో సందర్శించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ సుజాత మాట్లాడుతూ ఎవరైనా ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ప్రకృతి సంపద అయిన ఇసుకను రవాణా చేస్తే కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## భాజపా అర్బన్ మండల నూతన కార్యవర్గం ఎన్నిక

**- భాజపా అర్బన్ మండలాధ్యక్షులు : బుర్ర శేఖర్ గౌడ్**



వేములవాడ,(ప్రశ్న న్యూస్) భారతీయ జనతా పార్టీ వేములవాడ అర్బన్ మండల అధ్యక్షులు బుర్ర శేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో మంగళవారం నూతన మండల కమిటీ నియామకం జరిగింది. ప్రధాన కార్యదర్శులు గా చంద్రగిరి ప్రశాంత్, నర్సింగోజు శంకర్, ఉపాధ్యక్షులుగా బిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, జింక శ్రీనివాస్, తిప్పారవేని రాజు, ఎరుగోక్కుల రమేష్ ,కార్యదర్శులుగా రెడ్డవేని శ్రీనివాస్, సంజీవ్ రెడ్డి, చొక్కాల మధు, బూర శేఖర్, అధికార ప్రతినిదులుగా కర్రె పవన్, విశ్వనాథం, శ్రీధర్ కోశాధికారి గా సోలంకి అరవింద్, కార్యవర్గ సభ్యులుగా బొల్లు తిరుపతి, తునికి అజయ్, గడ్డి ప్రశాంత్, ముద్దంగుల రవి, వేముల నాగరాజు. మహిళా మోర్చా అధ్యక్షురాలిగా ముదాం శిరీష-శ్రీనివాస్, కిసాన్ మోర్చా అధ్యక్షుడు గా గొనె భాస్కర్, ఓబీసీ మోర్చా అధ్యక్షుడిగా కొమ్మనబోయిన సంతోష్ యాదవ్, దళిత మోర్చా అధ్యక్షుడు గా గంటమహేష్, యువ మోర్చా అధ్యక్షుడు నాంపల్లి అరవింద్, సోషల్ మీడియా కన్వీనర్ గా బియ్యల మధురావు, లను నియమించడం జరిగిందని వేములవాడ అర్బన్ మండల భాజపా అధ్యక్షులు బుర్ర శేఖర్ గౌడ్ వెల్లడించారు.

## బీసీ రిజర్వేషన్ శాతాన్ని పెంచుతూ బిల్లు ప్రవేశపెట్టడం అభినందనీయం

**- పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు : చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్**




వేములవాడ,(ప్రశ్న న్యూస్) బీసీ రిజర్వేషన్లు పెంచడం పట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగా సంబరాలు జరుపుకున్నారు. బీసీ రిజర్వేషన్లు 42 శాతం పెంచుతూ అసెంబ్లీలో బిల్లు పెట్టడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ వేములవాడపట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి,మంత్రుల,స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ మిఠాయిలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం బీసీలకు 22 శాతం రిజర్వేషన్ ను 42 శాతం పెంచడం జరిగిందని, అలాగే కేంద్రం కూడా బీసీ రిజర్వేషన్ కు మద్దతు తెలుపాలని కోరారు.ఈ కార్యక్రమంలో పట్టణ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్,సాగర వెంకటస్వామి,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికరపు రాకేష్, నాయకులు కూరగాయల కొమురయ్య,బింగి మహేష్, ఇప్పపుల అజయ్,అన్నారం శ్రీనివాస్,పుల్కం రాజు, నాగుల రాము,వస్తాది కృష్ణ, కోలకాని రాజు,కొక్కుల రాజు, తదితరులు పాల్గొన్నారు.

## నీటి సమస్యను పరిష్కరించేందుకు కృషి



మేడ్చల్ ( ప్రశ్న న్యూస్) మేడ్చల్ మున్సిపల్ పరిధిలో నెలకొన్న నీటి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తున్నట్లు మేడ్చల్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేముల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మేడ్చల్ మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డి, డి ఈ విజయలక్ష్మితో కలిసి వేముల శ్రీనివాస్ రెడ్డి మంగళవారం మేడ్చల్ మండలం ఘనపూర్ గుట్టపై ఉన్న వాటర్ బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా మిషన్ భగీరథ సిబ్బందితో చర్చలు జరిపారు. అనంతరం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ అధికారులతో చర్చించి మేడ్చల్ మున్సిపల్ కు నీటి సరఫరా సక్రమంగా వచ్చే విధంగా కృషి చేస్తున్నట్టు తెలిపారు. మున్సిపల్ అధికారులు, మిషన్ భగీరథ సిబ్బందిని సమన్వయం చేస్తూ పది రోజుల్లోగా మున్సిపల్ పరిధిలో నీటి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చీర్ల రమేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు టి.యాదయ్య, మున్సిపల్ సిబ్బంది, మిషన్ భగీరథ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కుక్క కాటుకు గురైన విద్యార్థినికి

# మెరుగైన వైద్యం అందించాలి

**- నిర్లక్ష్యం వహించిన గురుకుల ప్రిన్సిపాల్ ను సస్పెండ్ చేయాలి**

**- ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గుండెల్లి కళ్యాణ్,మల్లారపు ప్రశాంత్ డిమాండ్**

వేములవాడ,(ప్రశ్న న్యూస్) ఎస్ఎఫ్ఐ రాజన్న సిరిసిల్ల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం చిన్న బోనాల గురుకుల బాలికల పాఠశాలలో ఐదవ తరగతి చదువుతున్న సువర్ణ అనే విద్యార్థి కుక్కకాటుకు గురికావడం జరిగింది. ఎస్ఎఫ్ఐ నాయకత్వం జిల్లా ఆసుపత్రికి మంగళవారం వెళ్లి విద్యార్థి ని ఆరోగ్య పరిస్థితులు తెలుసుకొని మెరుగైన చికిత్స అందించాలని డాక్టర్లతో, హాస్పిటల్ సూపరింటెండెంట్ తో మాట్లాడడం జరిగింది. అనంతరం ఎస్ఎఫ్ఐ నాయకులు,చిన్నారి తల్లిదండ్రులు కలిసి చిన్న బోనాల గురుకుల పాఠశాలకు వెళ్లి పాఠశాలను సందర్శించి పాఠశాల ముందు తల్లిదండ్రులతో కలిసి ధర్నా నిర్వహించడం జరిగింది. అనంతరం విద్యార్థికి మెరుగైన వైద్యం అందించి, చిన్న బోనాల గురుకుల పాఠశాలలో మౌలిక సౌకర్యాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందించారు.

ఈ సందర్భంగా ఎస్ ఎఫ్ ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గుండెల్లి కళ్యాణ్, మల్లారపు ప్రశాంత్ లు మాట్లాడుతూ చిన్న బోనాల గురుకుల హాస్టల్లో విద్యార్థినిని కుక్క కాటుకు గురికావడం బాధాకరమని, హాస్టల్లో వాచ్మెన్,అటెండర్ ఉన్నప్పటికీ కుక్కలు లోపలికి ఏ విధంగా ప్రవేశించాయని ప్రశ్నించారు.అక్కడ విధుల్లో ఉన్న వాచ్మెన్ నిర్లక్ష్యంతోనే కుక్కలు లోపలి ప్రవేశించాయని అన్నారు. గురుకుల పాఠశాలలో విద్యార్థులకు సరిపడా బాత్రూం లు లేక ఇబ్బందులు పడుతున్నారని,పాఠశాల ఆవరణమంతా చెత్త ,పిచ్చి మొక్కలతో నిండిపోయి ఉందని, బాత్రూంలు పాడైపోయి ఇప్పటికే ఆరు నెలలు గడుస్తున్నా ఇప్పటివరకు బాగు చేయించకపోవడం ముమ్మాటికీ ప్రిన్సిపాల్ నిర్లక్ష్యమే అని అన్నారు. బాత్రూం దగ్గర దుర్వాసన వస్తుందని,కోతులు కూడా పాఠశాలలోకి ప్రవేశించి విద్యార్థులను ఇబ్బందులు పెడుతున్నాయని అన్నారు. వెంటనే జిల్లా కలెక్టర్ స్పందించి గురుకుల పాఠశాలలకు వెళ్లి విద్యార్థులతో మాట్లాడి సమస్యల పరిష్కార కోసం కృషి చేయాలని కోరారు.విద్యార్థిని మెరుగైన చికిత్స అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు జాలపల్లి మనోజ్ కుమార్, నాయకులు రాకేష్, మనోఅభిషేక్, వినయ్, విద్యార్థిని తండ్రి డేవిడ్ రాజ్ తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



## బిసి బిల్లు ఆమోదం,

# ఏఎంసీలో పాలాభిషేకం

**- ఎస్సీ, బిసి బిల్లు ప్రవేశపెట్టిన తెలంగాణ సర్కార్**

**- వెనుకబడిన కులాల సంక్షేమం కోసం బిసి బిల్లు ప్రవేశపెట్టిన పొన్నం**

**- బిసిలకు విద్య, ఉద్యోగాల్లో "42"శాతం రిజర్వేషన్ల కోసం ప్రత్యేక బిల్లు ప్రవేశపెట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం**

**- బిసి,ఎస్సీ రెండు బిల్లులు పై వాడి వేడిగ అసెంబ్లీలో చర్చ**



కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ మరో సాహసోపేతమైన అడుగు ముందుకు వేసింది. నిన్న మంగళవారం అసెంబ్లీలో ఎస్సీ,బిసి బిల్లుల పై వాడి వేడిగ చర్చ జరిగింది. ప్రభుత్వం ప్రవేశపెట్టిన కీలకమైన రెండు బిల్లులు పై మంత్రులు వివరిస్తుంటే, ప్రతిపక్షాలు ప్రశ్నల వర్షం కురిపించారు. బిఆర్ఎస్ నాయకులకు దీటుగా సమాధానం చెప్పిన ప్రభుత్వ పెద్దలు. తెలంగాణ శాసనసభలో బిసి, ఎస్సీ రెండు వేర్వేరు బిల్లులు ప్రవేశపెట్టడమే కాకుండా విద్యార్థులు, యువతకు పెద్దపీటం వేశారు. స్థానిక సంస్థగత ఎన్నికల్లో నలభై రెండు శాతం రిజర్వేషన్ల కోసం మరో బిల్లు ప్రవేశపెట్టి ఆమోదించారు.తెలంగాణ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ బిసి బిల్లు ప్రవేశపెట్టారు.అలాగే బిసిలకు విద్య ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్ల కోసం ప్రత్యేక బిల్లు ఆమోదం తెలిపింది టిజే సర్కార్.ఏదేమైనా గతంలో ఎవరు తీసుకోని నిర్ణయం కాంగ్రెస్ పార్టీ తీసుకున్నందుకు ప్రజలు హర్షిస్తున్నారు. ఇదిలా ఉంటే అసెంబ్లీలో కాంగ్రెస్ పార్టీ బిసి ఎస్సీ రెండు వేర్వేరు బిల్లులు ప్రవేశపెట్టడమే కాకుండా ఆమోదం తెలిపినందుకు సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కూరగాయల మార్కెట్ చైర్మన్ రాగిరి ఆనంద్ బాబు నేతృత్వంలో యార్డు ప్రాంగణంలో



ముందుగా డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కి పూలమాల వేసి నివాళు లర్పించారు.అనంతరం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసి ఆనందోత్సాహంతో ఒకరినొకరు అభినందనలు తెలిపారు.బోయిన్ పల్లి ఏఎంసీ ఛైర్మన్ రాగిరి ఆనంద్ బాబు మాట్లాడుతూ బీసీ కుల గణన విజయవంతంగా పూర్తి చేసి అసెంబ్లీలో తీర్మానం ప్రవేశపెట్టి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించనున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కంటోన్మెంట్ కాంగ్రెస్ బీసీ నాయకులు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నట్లు,బీసీల హక్కులను గౌరవాన్ని పెంచేలా కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయాన్ని హర్షిస్తూ బోయిన్ పల్లి వ్యవసాయ మార్కెట్ వద్ద కంటోన్మెంట్ బీసీ నాయకులం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసి మిఠాయిలు పంచుకున్నాం అని ఆయన తెలిపారు.అలాగే విద్య,ఉద్యోగ,ఆర్థిక,రాజకీయ రంగాలలో బీసీలకు ప్రాధాన్యతను పెంచే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న కృషి అభినందనీయమని ఆనంద్ బాబు పేర్కొన్నారు.బీసీ బిల్లును అసెంబ్లీలో ఆమోదం తెలిపి కేంద్రానికి పంపి చట్టబద్ధత తీసుకురావాలని ఆయన కోరారు.బీసీల హక్కులు పరిరక్షించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న ఈ కీలక నిర్ణయం భవిష్యత్తు తరాలకు ఎంతగానో ఉపయోగపడుతుందని, ఓ బిసి బిడ్డగా గర్వంగా సగర్వంగా సంతోషంగా ఉందని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన్న ప్రతాప్, బోయిన్ పల్లి మార్కెట్ వైస్ చైర్మన్ దేవేందర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బద్రీనాథ్ యాదవ్, బోయిన్ పల్లి మార్కెట్ బోర్డు సభ్యులు, సుబ్రహ్మణ్యం స్వామి దేవాలయం మాజీ ఛైర్మన్ సంతోష్ యాదవ్, సాయి, అరవింద్ యాదవ్,పెద్దాల నర్సింహా స్థానిక కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఫోక్సో స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా ప్రభాకర్ రెడ్డి నియామకం

**"18 సంవత్సరాల లోపు బాల బాలికల తరపున, మహిళలకు న్యాయం జరిగేటట్టు కేసులు వాదిస్తా బాధితులకు, పోలీసులకు 24 గంటలు అందుబాటులో ఉంటా, గత 2022 నుంచి నేటి వరకు 786 ఫోక్సో కేసులు నమోదు"**





మేడ్చల్ ( ప్రశ్న న్యూస్) మేడ్చల్ పట్టణంలో గత మూడు సంవత్సరాల క్రితం ఫాస్ట్ ట్రాక్ స్పెషల్ ట్రయల్ కోర్టు, డిస్పోజల్ ఆఫ్ రేప్ , ఫోక్సో యాక్ట్ కోర్టు నిర్మాణం కోసం జస్టిస్ రాజశేఖర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. కానీ ఫోక్సో కోర్టు జడ్జిని ఇప్పటివరకు నియమించలేదు. గత 2022 నుంచి నేటి వరకు 786 ఫోక్సో కేసులు నమోదు కాగా బాధితులకు డేట్స్ ఇస్తున్నారు. ప్రస్తుతం ఫోక్సో కోర్టుకు జడ్జిని అతి త్వరలో నియమించుకుంటామని బార్ అసోసియేషన్ అధ్యక్షుడు హనుమంత్ రెడ్డి తెలిపారు. ఇదిలా ఉంటే సీనియర్ న్యాయవాది అయిన జి.ప్రభాకర్ రెడ్డిని ఫోక్సో స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా ఈ నెల 15న డైరెక్టర్ సుబ్బారెడ్డి వద్ద నియామక పత్రం అందుకుని 17న (సోమవారం) డిప్యూటీ డైరెక్టర్ మంజులా దేవి కి రిపోర్ట్ చేశారు.

ఈ సందర్భంగా ఫోక్సో స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా నియమితులైన జి.ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ 18 సంవత్సరాల లోపు బాల బాలికల తరపున న్యాయం జరిగేటట్టు కేసులు వాదిస్తానని, మహిళలపై అత్యాచారాలు జరిగిన, అత్యాచార యత్నాలు జరిగిన బాధితులకు, పోలీసులకు 24 గంటలు అందుబాటులో ఉంటానన్నారు. అనంతరం పోక్సో స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా నియమితులైన ప్రభాకర్ రెడ్డిని న్యాయవాదులు బి.జైపాల్ రెడ్డి, టి.వెంకటేశం, సి.కృష్ణ గౌడ్, అగ్నిహోత్రా రెడ్డి, చంద్రశేఖర్, రజిత యాదవ్, నరేందర్ రెడ్డి, పవన్ కుమార్, ప్రియాంక తదితరులు శాలువా కప్పి సన్మానించారు.

## బెట్టింగ్ యాప్స్ వ్యవహారంలో విష్ణుప్రియ,

# టేస్టీ తేజకు పోలీసుల నోటీసులు..!



బెట్టింగ్ యాప్స్ వ్యవహారంలో పంజాగుట్ట పోలీసులు విచారణను వేగవంతం చేశారు. యువత జీవితాలతో చెలగాటం ఆడుతున్న బెట్టింగ్ యాప్స్‌ని ప్రమోటు చేస్తున్న టీవీ నటులు, సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్లు సహా మంది పోలీసులు సోమవారం కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. ఈ కేసులో పోలీసులు యాంకర్, బిగ్‌బాస్ ఫేమ్ విష్ణుప్రియ, యూట్యూబర్, కమెడియన్ టేస్టీ తేజకు పోలీసులు నోటీసులు జారీ చేశారు. మంగళవారం సాయంత్రం 4 గంటలకు విచారణకు రావాలని నోటీసుల్లో ఆదేశించారు. విచారణ తర్వాత మరికొందరికి సైతం విచారణకు రావాలని నోటీసులు ఇచ్చే అవకాశం ఉన్నట్లు తెలుస్తున్నది.ఇప్పటికే బెట్టింగ్ యాప్స్‌ని ప్రమోట్ చేసిన ఇతర వ్యక్తులపై సైతం పోలీసులు ప్రత్యేకంగా దృష్టి సారించారు. బెట్టింగ్ యాప్స్‌ను ప్రమోట్ చేసిన ఇన్‌ఫ్లుయెన్సర్లు, యూట్యూబర్స్, టీవీ నటుల్లో పలువురిపై కేసులు నమోదైన విషయం తెలిసిందే. యాంకర్లు విష్ణుప్రియ, శ్యామల, హర్షసాయి, ఇమ్రాన్ ఖాన్, టేస్టీ తేజ, కిరణ్ గౌడ్, రీతూ చౌదరి, సుప్రీత, సుధీర్, అజయ్, సన్నీ యాదవ్ పలువురిపై పలు సెక్షన్లతో పాటు యాక్టుల కింద కేసులు నమోదు చేశారు. ఇప్పటికే సేకరించిన యాప్స్ లింక్స్ ఆధారంగా పోలీసులు నోటీసులు జారీ చేస్తున్నట్లు సమాచారం.



## 82 ఏళ్ల వయస్సు..

# 350 కోట్ల సంపాదన..

### దేశంలోనే అత్యధిక ట్యాక్స్ కట్టిన సెలబ్‌గా బిగ్ బీ



బాలీవుడ్ మెగాస్టార్ అమితాబ్ బచ్చన్ గురించి ప్రత్యేక పరిచయాలు అక్కర్లేదు.బాలీవుడ్‌లో సుదీర్ఘ కాలంగా కొనసాగుతూ, ఈ వయసులో కూడా అలుపన్నది లేకుండా పని చేస్తున్నారు. ఒకవైపు సినిమాలు మరోవైపు టీవీ షోస్, అడ్వర్టైజింగ్ ఒప్పందాలు ఇలా అమితాబ్ బాగానే సంపాదిస్తున్నారు. 82 ఏళ్ల వయసులోనూ అన్ని తరాల ప్రేక్షకులను అలరిస్తూ ఉండడం గొప్ప విషయమే. కొద్ది రోజుల క్రితం కల్కి చిత్రంలో అమితాబ్ అశ్వత్థామ పాత్ర పోషించి అదరహో అనిపించాడు. ఆ పాత్రలో అమితాబ్‌ని తప్ప మరొకరిని ఊహించుకోలేము అనేలా ఆయన నటించారు. ఇప్పుడు అమితాబ్ చేతిలో పలు ప్రాజెక్టులు ఉన్నాయి. 82 ఏళ్ల వయస్సు ఉన్న అమితాబ్ ఏడాది సంపాదన అక్షరాలా 350 కోట్ల రూపాయలు. 2024-25 సంవత్సరానికి 120 కోట్లు వార్షిక పన్ను చెల్లించాడు. భారతదేశంలో అత్యధిక పన్ను చెల్లించిన మేటి నటుడిగా రికార్డులకి ఎక్కారు అమితాబ్. ఏడాది కాలంలో 350కోట్లు ఆర్జించి 120కోట్ల పన్ను చెల్లించారనే విషయం తెలిసి అందరు ఆశ్చర్యపోతున్నారు. అడ్వాన్స్ ట్యాక్స్ కింద ఇప్పటికే రూ. 52.50 కోట్లు చెల్లించినట్లు సమాచారం.బాలీవుడ్ బాద్ షా షారూఖ్ ఖాన్ ని వెనక్కి నెట్టి దేశంలో అత్యధిక ట్యాక్స్ కట్టిన సెలబ్రిటీగా నిలిచినట్టు పలు రిపోర్ట్స్ చెబుతున్నాయి. షారూఖ్ గత ఏడాది రూ.92 కోట్ల ట్యాక్స్‌తో తొలి స్థానంలో నిలిచాడు. ఇప్పుడు ఆ రికార్డ్‌ని బిగ్ బీ బ్రేక్ చేశాడు. అమితాబ్ ఈ వయస్సులో కూడా సినిమాలు, వాణిజ్య ప్రకటనలు, రియల్ ఎస్టేట్ సహా వివిధ కంపెనీల ద్వారా భారీగా ఆర్జిస్తున్నారు. అందుకే అంత పన్ను చెల్లించారు. పన్ను చెల్లింపుల్లో అమితాబ్ బచ్చన్ అందరికి స్ఫూర్తి కాగా, ఆయన తరహాలోనే రజనీకాంత్, పవన్ కల్యాణ్, మహేష్, విజయ్ లాంటి పెద్ద స్టార్లు సమయానికి పన్ను చెల్లిస్తూ . ఇక అమితాబ్ గత ఆరు దశాబ్ధాలుగా నటిస్తూనే ఉన్నారు. అమితాబ్ ఒక్కో సినిమాకి కోట్లలో పారితోషికాలు అందుకుంటున్నారు.అమితాబ్ హోస్ట్‌గా కౌన్ బనేగా కరోడ్‌పతి ఎంత పెద్ద హిట్ అయిందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు.



# 100 కోట్ల ఖరీదైన ఇల్లు

ఈ మధ్య సినిమాలు బాగా తగ్గించింది అగ్ర కథానాయిక నయనతార. ప్రస్తుతానికైతే కుటుంబం కోసమే ఎక్కువ సమయాన్ని కేటాయిస్తున్నది. దాదాపు 15ఏళ్ల సుదీర్ఘ కెరీర్‌లో ఎన్నో సక్సెస్‌ఫుల్ చిత్రాల్లో నయనతార భాగమైంది. ముఖ్యంగా మహిళా ప్రధాన కథాంశాలతో ప్రేక్షకులకు చేరువైంది. ఈ క్రమంలో తన సమకాలీన కథానాయికల కంటే నయనతార భారీ మొత్తంలో డబ్బును ఆర్జించిందని చెబుతారు. తాజాగా ఆమె 100కోట్లతో చెన్నైలో ఓ విలాసవంతమైన గృహాన్ని కొనుగోలు చేసింది. చెన్నైలో ప్రముఖులు ఉండే పోయెస్ గార్డెన్‌లో భర్త విఘ్నేష్ శివన్‌తో కలిసి ఆమె ఈ ప్రాపర్టీ కొనుగోలు చేసిందని తెలిసింది. దాదాపు మూడంతస్తులు ఉన్న ఈ భవనంలో మొదటి ఫ్లోర్ మొత్తం స్టూడియో కోసం కేటాయించారట. మిగతా రెండు ఫ్లోర్‌లలో అధునాతన సౌకర్యాలతో విలాసవంతంగా ఇంటిని సిద్ధం చేశారట. ఇంటీరియర్ డిజైన్స్‌కే పెద్ద మొత్తంలో వెచ్చించారని తెలుస్తున్నది. ప్రస్తుతం ఈ ఇంటికి సంబంధించిన ఫొటోలు సోషల్‌మీడియాలో అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాయి.

## అద్భుతాల కోసం

# ఎదురుచూడొద్దు!

నటుడు విజయ్‌వర్మతో తమన్నా బ్రేకప్ వార్త ఇప్పుడు బాలీవుడ్‌లో హాట్‌టాపిక్‌గా మారింది. గత రెండేళ్లుగా ప్రేమలో ఉన్న ఈ జంట ఇటీవలే విడిపోయారంటూ వార్తలొస్తున్నాయి. వృత్తిపరమైన అంశాల కారణంగా ఈ జంట మధ్య విభేదాలు తలెత్తాయని తెలుస్తున్నది. ఇటీవల ముంబయి రవీనాటాండన్ నివాసంలో జరిగిన హెూలీ వేడుకల్లో కూడా ఈ జంట విడివిడిగానే కనిపించారు. దీంతో ఈ జంట బ్రేకప్ నిజమేనని అభిమానులు నిర్ధారణకు వచ్చారు. ఈ నేపథ్యంలో తమన్నా పెట్టిన తాజా పోస్ట్ ఆసక్తికరంగా మారింది. ఎప్పుడూ తన వృత్తిపరమైన ఫొటోషూట్స్‌ను షేర్ చేసే తమన్నా ఓ సందేశాత్మక కోట్‌ను పోస్ట్ చేయడం విశేషం. జీవితంలో అద్భుతాలు జరుగుతాయని ఎదురుచూడొద్దని, మనమే వాటిని సృష్టించుకోవాలంటూ తమన్నా తన సందేశంలో పేర్కొంది. బ్రేకప్ బాధ నుంచి ఉపశమనంగా ఆమె ఈ పోస్ట్ పెట్టిందని అభిమానులు భావిస్తున్నారు. ప్రస్తుతం తమన్నా తెలుగులో 'ఓదెల-2' చిత్రంలో నటిస్తున్నది.



# వేసవిలో వినోదాల జల్లు



ఇటీవల విడుదలైన 'కోర్ట్' చిత్రంతో మంచి విజయాన్ని అందుకున్నారు ప్రియదర్శి. ఆయన నటిస్తున్న తాజా చిత్రం 'సారంగపాణి జాతకం'. మోహనకృష్ణ ఇంద్రగంటి దర్శకుడు. శ్రీదేవి మూవీస్ పతాకంపై శివలెంక కృష్ణప్రసాద్ నిర్మిస్తున్నారు. ఏప్రిల్ 18న ఈ చిత్రాన్ని విడుదల చేస్తున్నట్లు మేకర్స్ తెలిపారు. ఇంటిల్లిపాదినీ కడుపుబ్బా నవ్వించే చిత్రమిదని, ఆద్యంతం చక్కటి హాస్యంతో మెప్పిస్తుందని, ఇటీవల విడుదలైన టీజర్‌లో సారంగపాణి ప్రపంచాన్ని ఆవిష్కరించామని నిర్మాత పేర్కొన్నారు. వేసవిలో వినోదాల జల్లులా ప్రేక్షకుల్ని మెప్పించే చిత్రమిదని దర్శకుడు మోహనకృష్ణ ఇంద్రగంటి తెలిపారు. రూప కొడువాయూర్, నరేష్ విజయకృష్ణ, తనికెళ్ల భరణి, శ్రీనివాస్ అవసరాల తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: వివేక్‌సాగర్, రచన-దర్శకత్వం: మోహనకృష్ణ ఇంద్రగంటి.

## 20ఏండ్ల పాటు

# గుర్తుండిపోతుంది

కల్యాణ్‌రామ్ కథానాయకుడిగా విజయశాంతి కీలక పాత్రలో నటిస్తున్న చిత్రం 'అర్జున్ సన్నాఫ్ వైజయంతి'. ప్రదీప్ చిలుకూరి దర్శకుడు. అశోక్ వర్ధన్ ముప్పా, సునీల్ బలుసు నిర్మాతలు. సోమవారం టీజర్‌ను విడుదల చేశారు. ఐపీఎస్ ఆఫీసర్ విజయశాంతి విధి నిర్వహణలో నేరస్థులను ఎదుర్కొనే సన్నివేశాలతో టీజర్ ఆరంభమైంది. వైజాగ్‌లో నేరాలను నియంత్రించడంలో పోలీసులు విఫలమవడంతో అర్జున్ రంగ ప్రవేశం చేస్తాడు. ఈ నేపథ్యంలో టీజర్ ఆసక్తికరంగా సాగింది. చాలా రోజుల తర్వాత పవర్‌ఫుల్ యాక్షన్ ఘట్టాల్లో భాగమయ్యే అవకాశం దక్కిందని, ఆ సన్నివేశాలన్నీ సహజంగా అనిపిస్తాయని, తన అభిమానులకు ఫుల్‌మీల్స్‌లాంటి సినిమా ఇదని విజయశాంతి చెప్పారు. కల్యాణ్‌రామ్ మాట్లాడుతూ "కర్తవ్యం' సినిమాలో వైజయంతికి కొడుకు పుడితే ఎలాంటి సంఘటనలు చోటుచేసుకుంటాయన్నదే ఈ సినిమా కథ. నా కెరీర్‌లో 'అతనొక్కడే' సినిమా ఎప్పటికీ గుర్తుంటుంది. అదే తరహాలో ఈ సినిమా కూడా 20ఏళ్ల పాటు గుర్తుండిపోతుంది. స్త్రీమూర్తులను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉంది. వారి కోసం మనం ఎలాంటి త్యాగం చేసినా సరిపోదనే సందేశంతో ఈ సినిమా ఆకట్టుకుంటుంది' అన్నారు. విజయశాంతిగారు ఒప్పుకుంటేనే ఈ సినిమా చేద్దామనుకున్నామని, ఆమె అంగీకారంతోనే ఈ ప్రాజెక్ట్ ముందుకెళ్లిందని దర్శకుడు ప్రదీప్ చిలుకూరి తెలిపారు. ఈ సినిమాకు విజయశాంతిగారు ఆయువుపట్టులా నిలిచారని నిర్మాత సునీల్ బలుసు అన్నారు. ఈ కార్యక్రమంలో చిత్ర యూనిట్ సభ్యులందరూ పాల్గొన్నారు. ఈ చిత్రానికి సంగీతం: అజనీష్ లోక్‌నాథ్, రచన-దర్శకత్వం: ప్రదీప్ చిలుకూరి.



## బద్ది పోచమ్మ ఆలయంలో

# నెలకొన్న భక్తుల రద్దీ





**వేములవాడ,(ప్రశ్న న్యూస్)** వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి అనుబంధ దేవాలయమైన బద్ది పోచమ్మ ఆలయం మంగళవారం భక్తులతో కిటకిటలాడింది. ఆనవాయితీ ప్రకారం సోమవారం తమ ఇష్టదైవమైన రాజరాజేశ్వర స్వామిని దర్శించుకున్న వేలాది మంది భక్తులు మంగళవారం బద్ది పోచమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వారు తెల్లవారుజామునే భక్తిశ్రద్ధలతో నైవేద్యం వండి బోనం తయారుచేసి ఊరేగింపుగా ఆలయం వద్దకు చేరుకున్నారు. బద్ది పోచమ్మ అమ్మవారికి బోనం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. భారీ సంఖ్యలో జనం తరలి రావడంతో క్యూ లైన్లు కిక్కిరిసిపోయాయి. అమ్మవారి దర్శనానికి సుమారు రెండు గంటలకు పైగా సమయం పట్టింది. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు దళిత కుండా ఆలయ అధికారులు ఏర్పాట్లను ఎప్పటికప్పుడు పర్యవేక్షించారు.

## జర్నలిస్టుల ఆరోగ్య పథకాన్ని అమలు చేయాలి

- టీయుడబ్ల్యుజె యూనియన్ జిల్లాధ్యక్షులు : దండి సంతోష్ కుమార్
- జర్నలిస్టుల అన్ని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాను
- వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ : ఆది శ్రీనివాస్



**వేములవాడ,(ప్రశ్న న్యూస్)** తెలంగాణ రాష్ట్రంలో జర్నలిస్టులకు, వారి కుటుంబ సభ్యులకు ఆరోగ్య పథకం అమలుకు కృషి చేయాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టియూడబ్ల్యూజే) రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర జర్నలిస్ట్ హెల్త్ కమిటీ సభ్యులు దండి సంతోష్ కుమార్ మంగళవారం వేములవాడ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు పుట్టపాక లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి నూగూరి మహేష్,ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు ప్రశాంత్, కోశాధికారి నరేష్, సంయుక్త కార్యదర్శి దూలం సంపత్ ,ప్రెస్ క్లబ్ కార్యవర్గ సభ్యులు మ్యాన శ్రీనివాస్,గుడిసె కిషన్, ఉల్లందుల మల్లేశం,నామాల శ్రీనివాస్, రేగుల సాయి బాబాలు ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ను విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు మంగళవారం అసెంబ్లీలోని ఆది శ్రీనివాస్ చాంబర్లో ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి,వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు గత ఐదేళ్లుగా రాష్ట్రంలో జర్నలిస్టుల ఆరోగ్య పథకం అమలుకాకపోవడంతో జర్నలిస్టులు అనుభవిస్తున్న కష్టాలను ఆది దృష్టికి తీసుకెళ్లారు. అసలే ఆర్థిక కష్టాలతో జీవితాలు కొనసాగిస్తున్న జర్నలిస్టులకు, వైద్య ఖర్చులు మరింత భారంగా మారాయని , అప్పులు చేసి జర్నలిస్టులు వైద్యం పొందే పరిస్థితి నెలకొందని వారు ఆది కి వివరించారు. అనంతరం దీనిపై స్పందించిన ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ జర్నలిస్టులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని,త్వరలోనే ఈ సమస్యకు పరిష్కారం చూపేందుకు ప్రత్యేక కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## సమృద్ధిగా త్రాగునీటి సరఫరాకు పటిష్ట చర్యలు

- వరి పంటను క్షేత్రస్థాయిలో పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేసిన
- కలెక్టర్ రాహుల్ రాజ్



**మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్)** మెదక్ జిల్లా రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలో కలెక్టర్ విస్తృత పర్యటన చేసి తాగునీటి సరఫరా పై స్వయంగా ప్రజలను అడిగి తెలుసుకున్నారు . ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులకు పలు సూచనలు చేస్తూఈ వేసవి లో మిషన్ భగీరథ నీటి సరఫరాకు ఎలాంటి అంతరాయం కలగకుండా జాగ్రత్తలు వహించాలని అన్నారు. మిషన్ భగీరథ నీటి అవసరాలు,ప్రస్తుతం జలాశయంలో అందుబాటులో ఉన్న నీతి లభ్యత వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి గ్రామమునకు అవసరమైన మేరా సమృద్ధిగా త్రాగునీటి సరఫరా చేయాలని తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలో వరి పంటను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 02 లక్షల ఎకరాలు వరి సాగు చేయడం జరిగిందని ఇరిగేషన్ ద్వారా రైతులు వేసిన వరి పంట సమృద్ధిగా సాగునీరు అందినదని జిల్లాలో ఎక్కడా కూడా సాగునీరు కొరత తో పంటలు ఎండిపోవడం జరగలేదని, తెలిపారు. మండల వ్యవసాయ అధికారుల ద్వారా రైతుల పండించిన పంటలపై ఎప్పటికప్పుడు తగిన సలహాలు చూసిన అందిస్తూ రక్షణా చర్యలు చేపడుతున్నారని చెప్పారు. సాగునీరు సరఫరా విషయంలో వరి పైరు ఏ స్థితిలో ఉంది, సాగునీటి లభ్యత ఏ మేరకు అందుబాటులో ఉంది.వరి పంట దిగుబడులు చేతికి వచ్చేందుకు ఇంకా ఎంత సమయం పడుతుంది, గతేడాది యాసంగిలో పంటల పరిస్థితి ఎలా ఉండింది, ఏ రకం ధాన్యం సాగు చేస్తున్నారు తదితర అన్న అంశాలను క్షేత్రస్థాయిలో. ప్రస్తుత వరి పంట సాగునీరు అందే పరిస్థితి వివరాలను రైతులను అడిగి తెలుసుకున్నారుఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట మునిసిపల్ కమిషనర్ దేవేందర్ సంబంధిత మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మంథని స్థానిక సాంఘిక సంక్షేమ గురుకులంలో ముసలం

- ఆకస్మికంగా కలెక్టర్ పర్యవేక్షణ జరిగినప్పటికి
- విద్యార్థుల గొడవలను పట్టించుకోని గురుకుల ప్రిన్సిపాల్
- ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన సాంఘిక సంక్షేమ గురుకుల కథనం.




**మంథని (ప్రశ్న న్యూస్)** మంథని స్థానిక సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల మానవ మనగడకు ప్రాణవాయువు ఎంత అవసరమో ప్రపంచ విజ్ఞానాన్ని అందించుటకు గురుకులాలలో విద్యా అంత అవసరమని కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పినప్పటికి సరియైన విద్యా బోధన జరగకుండా ప్రిన్సిపాల్ వ్యవహరిస్తున్నాడు. ఉపాధ్యాయుల పట్ల గాని విద్యార్థుల పట్ల గాని సరైన అడ్మినిస్ట్రేషన్ చేయకుండా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నాడు. ప్రతిరోజు ప్రేయర్ కు హాజరు కాకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాడు. విద్యార్థుల మధ్య సంబంధాలు పెంపొందించకుండా ఒంటెద్దు పోకడలతో మంత్రి ఇలాకాలో ఇలా వ్యవహరిస్తుంటే ప్రిన్సిపాల్ వ్యవహారాన్ని పట్టించుకునే నాథుడే కరువైనాడు విద్యార్థులకు సుశీశుభ్రత పాటించకుండా సరైన సమయంలో భోజనాలు అందించకుండా వారు చదువుకునే విద్యకు భంగం కలిగిస్తున్నారు. రాత్రిపూట నైట్ డ్యూటీలను ఉపాధ్యాయులకు వేయకుండా కొంత మంది ఉపాధ్యాయులతో చిట్ చాట్ లు చేస్తున్నాడు. ఒక విద్యార్థికి ఆహ్లాదకరమైన వాతావరణం లో చదువులు బోధిస్తే దేశ భవిష్యత్తుకు బాటలు వేయవలసిన విద్యార్థులకు ఉపాధ్యాయులు సమయానికి రాకుండా విద్యా ప్రమాణాలను పాటించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. ఎంతో కొంత ఉన్న చదువును గురుకులాలకు వస్తే ఉన్న చదివే మర్చి పోయే పరిస్థితి ఏర్పడుతుంది. ఈ విద్యార్థుల బాధను తల్లిదండ్రులు ఎవరికి చెప్పవలసిన అవసరం ఉన్నదో అది దేవుడు ఎరుగు. వేలకు వేలు జీతాలు తీసుకొని చదువురాని మొద్దులుగా విద్యార్థులను ఉపాధ్యాయులు తయారు చేస్తే పిల్లల భవిష్యత్తు భగవంతుడు ఎరుగు గురుకులాలలో ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి మంచి విద్యను విద్యార్థులకు అందించాలని దృఢ సంకల్పంతో వెళుతున్న క్రమంలో మంథని సాంఘిక సంక్షేమ గురుకులంలో ఆంగ్ల విద్య, తెలుగు విద్యా రాకుండా పనికిరాని శుద్ధ మొద్దుల్లాగా విద్యార్థులు తయారవుతున్నారు. ఈ మధ్యకాలంలో ఇంటర్మీడియట్ పరీక్షలు జరుగుతున్న క్రమంలో విద్యార్థుల మధ్య దుష్ప్రవర్తన అలవడి ఎన్నో వ్యసనాలకు బానిసలు అవుతున్న ప్రిన్సిపాల్ లెక్చరర్లు చూసి చూడనట్టుగా పట్టించుకోని పాపాన పోలేదు. నిత్యము ఏదో అలజడి విద్యార్థుల మధ్య కొట్లాటలు విద్యార్థుల అసాంఘిక కార్య కలాపాలు. సీనియర్ల మధ్య జూనియర్ల మధ్య ఎన్నో విపత్కరమైన ఇబ్బందులు సృష్టించుకుంటూ కాలాన్ని గడుపుతున్న విద్య అందలమెక్కుతున్నది రెసిడెన్షియల్ ప్యాటరన్ ప్రతి ఉపాధ్యాయుడు గురుకుల పాఠశాల కళాశాల ఆవరణలోనే స్థిర నివాసము ఉండాలి మరియు ప్రిన్సిపాల్ కోటరు ఉన్నప్పటికీ దానిని యోగ్యత లేని దానిగా సర్టిఫికెట్ సృష్టించుకుని బయట ప్రిన్సిపాల్ నివసిస్తున్నాడు. కాళేశ్వరం బ్యారేజీ కూలిన సంధంగానే ఉన్నది దీనిపైన పై అధికారులు తనిఖీ చేసి ప్రిన్సిపాల్ పై తక్షణమే చర్యలు ఎందుకు తీసుకోవడం లేదు అధికారులు ఎమైన కుమ్మకు అయినారా? దీని ఆంతర్యం ఏమిటో విద్యార్థుల తల్లిదండ్రులకు అర్థం కావడం లేదు ప్రజా ప్రతినిధులకు కలెక్టర్ కు, జడ్ ఓ కు ఈ విషయం అర్థం కావడం లేదా? లక్షలు, లక్షలు వెచ్చించి పిన్స్ పాల్ కోటర్ నిర్మిస్తే నిరుపయోగంగా అందరికి కండ్ల ముందు కనిపిస్తు ఉన్నప్పటికీ కూడా అధికారులు కరువైనారాణి విద్యార్థుల తల్లిదండ్రులు ఈ గురుకులంపై ఆందోళన చెందుతున్నారు. అసలు ఈ గురుకులంలో ఏం జరుగుతుందో రహస్యం ఏమిటో విద్యార్థుల తల్లిదండ్రులకు అర్థం కావడం లేదు స్థానిక ప్రతిపక్షమని చెప్పుకుంటున్న ప్రజా నాయకులకు ఈ స్థానిక గురుకుల సమస్యలు కనబడడం లేదా ఫిబ్రవరి 22 రోజు కలెక్టర్ గురుకులంలో బస చేస్తే 23వ రోజు నైట్ పదో తరగతి విద్యార్థులు అవగాహన రహిత్యముతో కొట్టుకున్నారు. ఆ కారణముతోటి పదవ తరగతి విద్యార్థులను గురుకులం నుండి సస్పెండ్ చేసినాడు సస్పెండ్ చేసిన పిల్లల తల్లిదండ్రులు విద్యార్థుల భవిష్యత్తు దృశ్య పదవ తరగతి పరీక్షలు ఉన్నందున సస్పెండెన్స్ ఎత్తివేయాలని తల్లిదండ్రులు ప్రాధేయపడినప్పటికీ అనేక కారణాలు చెప్పి చదువుకునే విద్యార్థుల హక్కులకు భంగము కలిగిస్తున్న ప్రిన్సిపాల్ ను ఉపాధ్యాయులను విద్యాహక్కు చట్టం ప్రకారము శిక్షకు అర్హులు కారా? ఆ తల్లిదండ్రుల తోటి మీరు ఏం చేసుకుంటారో చేసుకో పోండి అని మీ దిక్కున కాడ చెప్పుకోండి అని వారిని బెదిరించినాడు. తల్లిదండ్రులు తలలు పట్టుకొని మా సమస్యకు పరిష్కారం ఎక్కడ దొరుకుతుందని మంత్రి క్యాంప్ ఆఫీస్ కి పోతే మంత్రి పిఏ ఫోన్ చేసినా కూడా ప్రిన్సిపాల్ బేకాతరగా చేసి ఫోన్ పెట్టేసినాడు. మరి మంత్రికి ఈ విషయం తెలియదా తెలిసి కూడా ఇలా చేస్తున్నారా? ఏది ఏమైనాప్పటికీ పిల్లల భవిష్యత్తు దృష్టిలో పెట్టుకుని కలెక్టర్, సాంఘిక సంక్షేమ సెక్రెటరీ విద్యార్థులకు తగిన న్యాయం చేయాలని వెనువెంటనే ప్రిన్సిపాల్ కు ఆదేశాలు జారీచేసి ఇలాంటి ప్రిన్సిపాల్ మాకు వద్దని మంత్రికి, సీఎం రేవంత్ రెడ్డికి విద్యార్థుల తల్లిదండ్రులు మొరపెట్టుకుంటున్నారు.

## రాజన్న సేవలో రాష్ట్ర ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమీషన్ చైర్మన్ : జస్టిస్ దేవరాజు



**వేములవాడ,(ప్రశ్న న్యూస్)** తెలంగాణ స్టేట్ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమీషన్ చైర్మన్,విశ్రాంత న్యాయమూర్తి దేవరాజు నాగార్జున్ మంగళవారం వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామివారిని దర్శించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా వారికి ఆలయ అర్చకులు, వేద పండితులు ఘనంగా స్వాగతం పలికారు. స్వామివారి దర్శనం అనంతరం అర్చకులు వారిని ఆశీర్వదించగా ఈఓ వినోద్ స్వామివారి లడ్డూ ప్రసాదం అందజేశారు. కోడె మొక్కులు సైతం చెల్లించుకొని సేవలో తరించారు. వారి వెంట ఆలయ ఏఈఓ బ్రహ్మన్నగారి శ్రీనివాస్,పర్యవేక్షకులు శ్రీకాంతాచారి,ఆలయ ఇన్స్పెక్టర్ నరేందర్,జూనియర్ అసిస్టెంట్ సింహాచారి,పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు



మెదక్ ప్రతినిధి( ప్రశ్న న్యూస్ ) కొల్చారం మండల పరిధిలోని కిష్టాపురం గ్రామం నుండి కొల్చారం మూలమలుపు వరకు జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు మంగళవారం నాడు నేషనల్ హైవే 765డి పైన ఉన్న బ్లాక్ స్పాట్ ను గుర్తించి రేడియం తో కూడిన రబ్బర్ బొలార్డ్స్ ను ఏర్పాటు చేయడం జరిగిందని కొల్చారం ఎస్సై మొహమ్మద్ గౌస్ మీడియాతో తెలిపారు ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ గతంలో రోడ్డు ప్రమాదాలు ఎక్కువ జరగడం దాని దృష్టిలో ఉంచుకొని రోడ్డు ప్రమాదాలకు నివారించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టేమని కొల్చారం ఎస్ఐ మహమ్మద్ గౌస్ తెలిపారు

అదేవిధంగా కిష్టాపూర్ పరిధిలోని నిత్యం ప్రమాదాలు జరుగుతుందని కిష్టాపూర్ గ్రామ తాజా మాజీ సర్పంచ్ గోదావరి వెంకటరాములు ఎస్సై మహ్మద్ గౌస్ దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించి రబ్బర్ బొల్లార్ట్స్ ఏర్పాటు చేయడం జరిగింది అడిగిన వెంటనే రోడ్డు చిహ్నాలను ఏర్పాటు చేసినందుకు కిష్టాపూర్ గ్రామ ప్రజల తరఫునుండి ఎస్సై మమ్మద్ గౌస్ కు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపిన కిష్టాపూర్ గ్రామ తాజా మాజా సర్పంచ్ తిరునగరి గోదావరి వెంకటరాములు ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## జర్నలిజం ఉనికిని నిలబెట్టుటకై

## ఆరాటపడే జర్నలిస్టులు ఎందరో



జర్న లిజమా ఓ జర్న లిజమా
జగతిలో జాలువారే అక్షరమా
నీకై ఆరాటపడే జర్నలిస్టులు ఎందరో
నీ ఉనికిని నిలబెట్టుటకై ఆరాటపడే
జర్నలిస్టు లు ఎందరో
బ్రతుకు పోరాటాన్ని కలంతోనే అంటూ
ఎండనక, వాననక, పగలనక,రేయనక
సాగే టీ నావలు మీరే
జర్నలిస్ట్ ల కంటి మాటున దాగిన
కన్నీళ్ళు ఎన్నో
జర్నలిస్ట్ ల గుండె చాటున దాగిన భాధలు
ఎన్నో కనిపించే శత్రువుతో, కనిపించని
శత్రువుతో పోరాడే సైనికులు మీరే
శ్రమించే శ్రమజీవులు మీరే
కష్టించే కష్ట జీవులు మీరే
నిజాల కు నిలువు టద్దాలు
నిజాయితి కి నిదర్శనాలు
కాలనుకనుగుణంగా సాగే టి రథ సారథులు మీరే
కలమే మీ ఆయుధం
కాలమే మీ నేస్తం
ఎగిసిపడే కెరటమే మీకు ఆదర్శం
ప్రవహించే ప్రవాహమే మీ పయనం
సాగేటి సాగరమే మీ గమ్యం
వీచే గాలులకు ఎదురెళ్లే వీర సైనికులు మీరే
జరిగేటి ఘోరాలను తెలిపేటి చిత్రగుప్తులు మీరే
ప్రమాదాలు జరిగితే వాటిని తెలియజేస్తూ మదన పడ్డ గడియలు ఎన్నో
ఎక్కడో జరిగే వింతలు, విశేషాలను తెలియజేసేటి సింహ స్వప్నాలు మీరే
చిరునవ్వులకు చిహ్నాలు
సంతోషాలకు సాగరాలు
సెలయేటి సంద్రాలు
ఎగిసెకెరటాలు
మానవత్వపు కిరణాలు
మౌనాలకు మార్గదర్శకాలు
మీరు వ్రాసే అక్షరాలు నేటి తరానికి వారధి
మీరు తెలిపే నిజాలు రేపటి తరానికి పునాది
మీ త్యాగాలకు, మీ ఓర్పులకు, మీ సహనానికి వేల, వేల వందనాలు నేస్తమా
మీ కష్టాలను చూస్తూ మీ గురించి నాకు కొంత వరకే తెలిసి వ్రాసిన నేస్తం
ఇందులో మీకు ఏమైనా భాధకలిగించిన పదాలు ఉంటే పెద్దమనస్సుతో మన్నిస్తారని మీ నేస్తం.

చెరకు గౌతమి, కవయిత్రి, ఆర్టీసీ ఉద్యోగి

# వేములవాడలో సాంస్కృతిక యూనివర్సిటీ ఏర్పాటు చేయాలి

- టీటీడీ తరహాలో బోర్డుగా మార్చాలి
- అసెంబ్లీలో.....ప్రభుత్వ విప్ : ఆది శ్రీనివాస్



**వేములవాడ,(ప్రశ్న న్యూస్)** దక్షిణ కాశీగా పేరు గాంచిన, ప్రసిద్ధ శైవక్షేత్రమైన వేములవాడ పట్టణంలో సాంస్కృతిక యూనివర్సిటీని ఏర్పాటు చేయాలని వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం అసెంబ్లీలో దేవాదాయ ధర్మాదాయ శాఖ సవరణ బిల్లుపై చర్చలో ప్రభుత్వ విప్ మాట్లాడుతూ రూ. 100 కోట్ల పైబడిన ఆలయాలను తిరుమల తిరుపతి దేవస్థానం తరహాలో బోర్డుగా మార్చాలని చెప్పాడాన్ని స్వాగతిస్తున్నామని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో వేములవాడ రాజన్న ఆలయం,యాదగిరిగుట్ట నరసింహస్వామి ఆలయాలు పెద్ద దేవాలయాలుగా విరజిల్లుతున్నాయని తెలిపారు. దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర ఆలయ ఆదాయం రూ.189 కోట్లుగా ఉంటుందని పేర్కొన్నారు. తిరుమల తిరుపతి దేవస్థాన తరహాలో రాజన్న ఆలయానికి ట్రస్ట్ బోర్డు ఏర్పాటు విషయమై క్యాబినెట్ లో కుడా చర్చించడం జరిగిందని తెలిపారు. గత ప్రభుత్వం రంగురంగుల బ్రోచర్లలో అభివృద్ధి చూపించింది తప్ప ఒక్క ఇటుక కూడా కొత్తది పెట్టింది లేదని విమర్శించారు. పట్టణంలో మూడవ బ్రిడ్జి నిర్మాణం కాకున్నా దానిపై కార్లు వెళ్లినట్లుగా రాజన్న భక్తులను, పట్టణవాసులను మోసం చేశారని అన్నారు. గుడి చెరువును పూడ్చి కొత్తగా చెరువును తవ్వలేదన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మళ్ళీ పోయినా రూ. 20 కోట్ల వీటీడీఏ నిధులను తిరిగి తెప్పించి బద్ది పోచమ్మ ఆలయం వద్ద పనులు ప్రారంభించడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు సీఎంఓ అధికారులు,మూడు మార్లు శృంగేరి వెళ్లి పీఠాధిపతుల సలహాలు సూచనలు తీసుకొని రూ.77 కోట్లతో ఆలయ విస్తీర్ణకు ముఖ్యమంత్రి చేతుల మీదుగా శంకుస్థాపన చేయడం జరిగిందని,రూ.35 కోట్లతో అన్నప్రసాద సత్రానికి శంకుస్థాపన చేయడం జరిగిందని పేర్కొన్నారు. రూ.47 కోట్లతో రోడ్డు వెడల్పు చేస్తామన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో శ్రీ వెంకటేశ్వర సాంస్కృతిక యూనివర్సిటీ ఉండేదని, తెలంగాణ వచ్చాక యూనివర్సిటీ లేదని వేములవాడ ప్రాంతంలో సంస్కృతిక యూనివర్సిటీ ఉంటే అన్ని రకాలుగా అనుకూలంగా ఉంటుందని పేర్కొన్నారు. తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫారసు లేఖలపై టీటీడీ అధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడి అమల్లోకి తేవడం పట్ల హర్ష వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ హయాంలో వేములవాడ ఆలయ నుండి 1000 మీటర్ల వరకు 2 అంతస్తుల భవనాల నిర్మాణం చేయకుండా జీఓను తీసుకురావడం జరిగిందని, దానిని సవరించాల్సిందిగా కోరారు.

# కో-లివింగ్ పేరుతో కొత్త దందా

**- హైదరాబాద్ లో విష సంస్కృతి**

**- తనిఖీలు చేయని అధికారులు**

**- కో-లివింగ్‌హాస్టల్స్‌కు అనుమతులు ఎవరిచ్చారు**



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** హైదరాబాద్‌లో కోలివింగ్ హాస్టళ్ల దందా వెలుగులోకి వచ్చింది. హైదరాబాద్ నగరానికి ఉద్యోగం, చదువు లేదా ఇతర అవసరాల కోసం రాష్ట్రాలు, దేశాల నుంచి వేలాది మంది యువత చేరుకుంటున్నారు. వారిని టార్గెట్ చేస్తూ కొంతమంది హాస్టల్ నిర్వాహకులు దోపిడీకి పాల్పడుతున్నారు. కోలివింగ్ హాస్టల్స్ అంటూ వేలకు వేలు దోచుకుంటున్నారు. హైదరాబాద్‌లోని చాలా ప్రాంతాల్లో ఈ కోలివింగ్ హాస్టల్స్ పెరుగుతున్నాయి. మాదాపూర్, జూబ్లీహిల్స్, హైటెక్ సిటీ, బేగంపేట్, కూకట్‌పల్లి, అమీర్పేట్ వంటి ప్రముఖ ప్రాంతాల్లో ఈ హాస్టల్స్ ఎక్కువగా ఉన్నాయి. ప్రస్తుతానికి కొందరు హాస్టల్ నిర్వాహకులు తమ హాస్టల్స్‌ను అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మార్చుకోవడం ఒక పెద్ద సమస్యగా మారింది.సాధారణంగా యువత హాస్టల్లో రెండు పడకలు, మూడు పడకల గదుల్లో ఉంటారు. ఎందుకంటే ఇది నూతన స్నేహ సంబంధాలను నిర్మించడానికి ఉద్యోగుల మధ్య సంబంధాలను మెరుగుపరచడానికి, విద్యార్థులకు చదువులో ఒకరినొకరు సహాయం చేసుకోవడానికి సహాయపడుతుంది. అయితే కొన్ని పీజీ హాస్టల్స్ దారి తప్పుతున్నాయి. హాస్టల్ నిర్వాహకులు ఇక్కడ చీకటి దందాను నడిపిస్తున్నారు. ఒకే గదిలో అమ్మాయి, అబ్బాయి ఉండవచ్చంటూ ప్రకటనలు చేస్తున్నారు. తెలిసిన వారి ద్వారా సిటీకి వచ్చిన వారిని ఈ బారిన పడేలా చేస్తున్నారు. మరో విషయం ఏంటంటే పోలీసులే మాకు పార్టనర్‌లు అంటూ కొత్త దందా చేస్తున్నారు.

**ఇక్కడ దందా ఏ విధంగా జరుగుతుందంటే..**

యువకుల బలహీనతలను కొందరు బలంగా మార్చుకుంటారు. మీ గదిలో అమ్మాయిలు ఉంటారు ఏం జరిగినా మాకు సంబంధం లేదు, వివాదాలు మాత్రం రాకుండా చూసుకోండి నెలకు ఇంత చెల్లిస్తే సరిపోతుందంటూ ప్రచారం చేస్తున్నారట. అయితే వారి మాటలు విని వేలకు వేలు డబ్బులు చెల్లించి మోసపోయిన వారు కూడా ఉన్నారని తెలుస్తోంది. సాధారణంగా ఉద్యోగస్తులు, విద్యార్థులు, ఆతిథ్య కార్యక్రమాలకు వచ్చే ఇతరులు పీజీ హాస్టల్స్‌లో చేరడం ఎక్కువగా చూస్తూ ఉన్నాం, కానీ కోలివింగ్ హాస్టల్స్‌లో మాత్రం వివిధ వయస్సుల వ్యక్తులు, వివిధ జాబ్స్ చేస్తూ ఒకే గదిలో ఉండవచ్చు. కోలివింగ్ హాస్టల్స్‌లో లగ్జరీ సౌకర్యాలు కూడా ఉంటాయి. వైఫై, ఎయిర్ కండీషనింగ్ గదులు, భోజన సౌకర్యం, వాషింగ్ మెషీన్, 24 గంటల నీటి సౌకర్యం, భద్రత తదితర సౌకర్యాలు అందుబాటులో ఉంటాయి.

కానీ వీటి ధరలు కూడా ఎక్కువగా ఉండవచ్చు. కొంతమంది వివిధ కారణాలతో వీటిని ఎంచుకుంటారు. అయితే కొందరు మాత్రం సాంఘికంగా కార్యకలాపాలకు మాత్రం వాడుకుంటున్నారు. నగరంలో ఎన్నో బాయ్స్, గర్ల్స్ హాస్టల్స్ ఉన్నా కోలివింగ్ ఆశ చూపి వారి జీవితాలతో ఆడుకుంటున్నారు హాస్టల్స్ నిర్వాహకులు. ఇలాంటి వాటిపై పోలీసులు దృష్టి పెట్టాలని నగరవాసులు కోరుతున్నారు.

# సివిల్ సప్లై అధికారుల ఇష్టా రాజ్యం



**కోరుట్ల(ప్రశ్న న్యూస్)** తెలంగాణా రాష్ట్రంలోని చాలా జిల్లాలలో కొంతమంది రైస్ మిలర్లపైన మాత్రమే సివిల్ సప్లై అధికారులు ఏరి కోరి కేసులు చేస్తున్నారు. అది ఎందువలన అంటే రైస్ మిల్లర్లు సి ఎం ఆర్ క్రింద దించుకున్న ధాన్యం మిల్లింగ్ చేసి ఇవ్వడానికి సమయం ఉన్నాగాని ఉన్నత అధికారుల ఆదేశాలంటూ జగిత్యాల జిల్లాలో జిల్లా వ్యాప్తంగా కేవలం ముగ్గురి రైస్ మిల్లర్ల పైన మాత్రమే క్రిమినల్ కేసులు, ఆర్ ఆర్ ఆక్ట్ కేసులు పెట్టిన తర్వాత కూడా ఆ మిల్లర్లను బియ్యం పెట్టాలంటూ మానసిక వేదనలకు గురిచేస్తున్నారు. కానీ జగిత్యాల జిల్లాలో గడువుతీరిన తర్వాత సీ ఎం ఆర్ క్రింద బియ్యం పెట్టని ఇంకా చాలా రైస్ మిల్లులపైన ఎలాంటి చర్యలు తీసుకోకుండా అధికారులు వ్యవహారిస్తున్నారు. అధికారుల వ్యవహారం మిగతా రైస్ మిలర్లకు చర్చనీయ అంశం అవుతుంది. జిల్లాలోని చాలా రైస్ మిల్లర్ల వద్ద నుండి మూడు పంటలకు సంబంధించిన బియ్యం బకాయిలు చెల్లించకపోయినా అట్టి మిల్లర్ల మిల్లులలో వడ్ల నిలువలలో తేడాలున్న తూ తూ మంత్రంగా ఉత్తుత్తి తనిఖీలు నిర్వహిస్తున్నారని పలువురు మిల్లర్లు బాహటంగానే అనుకుంటున్నారు. జగిత్యాల జిల్లాలో 2022-23 ఎండాకాలం లో 73 రైస్ మిల్లులకు 2లక్షల 64 వేల 503 టన్నుల వడ్లను కేటాయించారు. ఇలా కేటాయించిన వడ్ల నుండి మిల్లర్లు 1లక్ష 49 వేల 439 టన్నుల వడ్లను మిల్లర్లు సంస్థ కు అప్పగించారు. కానీ ఇప్పటి వరకు ఇంకా 1 లక్ష 15 వేల 064 టన్నుల వడ్లను ఇప్పటి వరకు మిల్లర్లు పౌరసరఫరాల సంస్థ కు అప్పాజెప్పుకున్నా ఆయా రైస్ మిల్లుల పైన ఎలాంటి చర్యలు చేపట్టకుండా అధికారులు కాలయాపన చేస్తూ ప్రభుత్వ ఖజానాకు గండికోడుతున్నారు. అంతేకాకుండా ఇప్పటివరకు జిల్లాలోని ఆయా మిల్లుల వద్ద నుండి 2023-24 వానాకాలం, 2023-24 ఎండాకాలం మరియు 2024-25 వానాకాలం వడ్లు అంటే ఒక్కో మిల్లరు వద్ద మూడు సీజన్ లకు సంబందించిన వడ్లు విలువ కొన్ని వందల కోట్లలో ఉంటాయి.ఇలా బకాయిలున్న రైస్ మిలర్లకు మళ్ళీ ఇప్పుడు కోతకు వచ్చే 2024 - 2025 రబీ సీజన్ కు వచ్చే వడ్లు సీ ఎం ఆర్ క్రింద దించుకోవడానికి బకాయి ఉన్న మిల్లర్లు, అధికారుల మధ్యన ఒక అంగీకారం కుదుర్చుకున్నట్లు ఇండస్ట్రీలో అనుకుంటున్నారు. అందుకే జిల్లాలోని రా రైస్ మిల్లర్లైనా, బాయిల్డ్ రైస్ మిల్లర్లైనా పాత బకాయిలు ముట్టజెప్పిన తర్వాతే అట్టి మిలర్లకు వచ్చే 2024-2025 ఎండాకాలం సీజన్ వడ్ల కేటాయింపులు జరపాలని పలువురు మిల్లర్లు అధికారులను కోరుతున్నారు.

# ఎఫ్ టి ఎల్, బఫర్ జోన్లో అక్రమ నిర్మాణం

**- నాగారం మున్సిపాల్టీ గోధుమ కుంటలో**

**- నాగారం రాంపల్లి లో అక్రమ షెడ్ల నిర్మాణం**

**- మున్సిపాల్టీ అదాయానికి గండి, చోద్యం చూస్తున్న మున్సిపల్ అధికారులు**











**నాగారం (ప్రశ్న న్యూస్ )** నాగారం మున్సిపాలిటీ పరిధిలోని గోధుమ కుంట గ్రామంలో ఎఫ్ టి ఎల్, బఫర్ జోన్లలో భారీ అక్రమ నిర్మాణం.చెర్లపల్లి నుండి రాంపల్లి విలేజ్కు వెళ్లే దారిలో అక్రమ షెడ్ల నిర్మాణం చేపడుతున్న ఎటువంటి చర్యలు తీసుకోకుండా చోద్యం చూస్తున్న నాగారం మున్సిపల్ అధికారులు. గోధుమకుంట ఎలిఫెంట్ వెంచర్లోని ఎరిమేలి వాగును ఆనుకొని ఉన్న ఎఫ్ టి ఎల్ స్థలంలో గ్రామ పంచాయతీ అధికారుల అండదండలతో పెద్ద ఎత్తున అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయి. గతంలో ఎలిఫెంట్ వెంచర్లో ఎఫ్ టి ఎల్, బఫర్ జోన్ స్థలాన్ని ఆక్రమించి నిర్మాణాలు చేపడితే ఇరిగేషన్ అధికారులు స్పందించి సుమారు పదికి పైన కేసులు నమోదు చేసారు, అదే వెంచర్లో ఇప్పుడు నిర్మాణాలు చేపడుతున్నా అధికారులు స్పందించక పోవడంతో పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఎఫ్ టి ఎల్, బఫర్ జోన్లలో హద్దులు ఏర్పాటు చేయకపోవడం తో అక్రమ నిర్మాణదారులు రెచ్చి పోతున్నారు. దీనికి అధికారుల తోడు, స్థానిక నాయకుల అండదండలు పుష్కలంగా ఉండడంతో యదేచ్ఛగా అక్రమ నిర్మాణాలు కొనసాగుతున్నాయి. ఇదంతా గోధుమకుంట కార్యదర్శి కనుసన్నల్లో జరుగుతున్నట్లు గ్రామస్థులు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

ఒక పేదవాడు ఇల్లు కట్టుకుంటే అనుమతులు తప్పనిసరి అదే బడాబాబులు ఎక్కడైనా, ఎప్పుడైనా, ఎలాయినా నిర్మాణాలు చేపడితే అవి అధికారులకు అవుపడవు.అదే పేదవాడికి, ఉన్నవాడికి తేడా. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.



# అసెంబ్లీలో ఏం జరగబోతోంది..



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్):** కేసీఆర్ పాపాల చిట్టా అంతా బయటపెడుతారా. ఇది ఇంటర్వెల్ మాత్రమేనని 19, 20 తేదీల్లో జరిగే సమావేశాల్లో ఇంకా చెబుతానన్నారు. ఇక అప్పు వద్దు అప్పు చేసి పప్పుకూడా కూడా వద్దంటున్నారు సీఎం. ఆదాయం పెంచి పేదలకు పంచాలన్న ఆలోచనతోనే ఉన్నామని, అబద్ధాల పునాదులపై పాలన నడిపించదలుచుకోలేదంటున్నారు. . కౌంటర్ ఎటాక్ చేస్తానంటున్నారు. రంగంలోకి దిగితే ఎలా ఉంటుందో చూపిస్తానంటున్నారు. లెక్కలతో సహా వస్తానంటున్నారు. లెక్క తేల్చేస్తానంటున్నారు. సభలోనే తేల్చుకుందామంటున్నారు. నిజానిజాలు బయటపెడుదామంటున్నారు. ఈనెల 19, 20 తేదీల్లో పాపాల చిట్టా విప్పుతానని సీఎం రేవంత్ రెడ్డి చెప్పడంతో ఏం జరుగుతోంది? ఎలా డీకోడ్ చేస్తారన్న ఉత్కంఠ రాజకీయవర్గాల్లో పెరుగుతోంది.ఒక అబద్ధాన్ని పదే పదే ప్రచారం చేస్తే చాలా మంది అదే నిజం అనుకుంటారు. ఇప్పుడు రాష్ట్రంలో ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ చేస్తున్న ప్రచారంపై ప్రభుత్వం ఇదే అభిప్రాయంతో ఉంది. అసత్యాలను, అర్ధ సత్యాలను తిప్పికొట్టేందుకు మాస్టర్ ప్లాన్ తో ఉంది. ఏ పని మొదలు పెట్టినా అందులో ఏదో ఒకటి తప్పు పట్టడం, తప్పు జరగకముందే జరుగుతాయని ప్రచారాలు చేయడాన్ని సీఎం రేవంత్ సీరియస్ గా తీసుకున్నారు. ఇప్పటికే అసెంబ్లీలో, బయట ఇదే ఇష్యూను ప్రస్తావిస్తున్నారు. అందరి లెక్కలు ముఖ్యంగా మాజీ సీఎం కేసీఆర్ లెక్కలన్నీ సభలోనే తేల్చేస్తానంటున్నారు.పంటలు ఎండిపోతున్నాయని, 15 నెలల్లోనే విపరీతంగా అప్పులు చేశారని, మూసీ పునరుజ్జీవం పేరుతో దోపిడీకి తెరలేపుతున్నారని, ఫ్యూచర్ సిటీలో పేరుతో భూపందేరం నడుస్తోందని, ఒక్కటేమిటి ఇలా ఎన్నో అంశాలపై విపరీతంగా ప్రచారాలు చేస్తున్న పరిస్థితి. వీటికి ఎప్పటికప్పుడు కౌంటర్లు ఇస్తున్నా.. ప్రతిపక్షానికి డోస్ సరిపోవడం లేదని అధికార పక్షం అనుకుంటోంది. ఎగ్జాంపుల్ సన్న ధాన్యానికి బోనస్ ఇవ్వడం వల్లే రబీ సాగు పెరిగిందని, గత రబీకన్నా ఎక్కువ సాగైందని వివరించాల్సిన పరిస్థితి. రబీలో 35 లక్షల ఎకరాల్లో వరి సాగైతే, ఈసారి 55 లక్షల ఎకరాలు సాగైందని చెబుతున్నారు. ప్రతి ప్రశ్నకు, ఆరోపణలకు ఓపికంగా సమాధానం, వివరణ ఇచ్చుకుంటూ ముందుకెళ్తున్నారు అధికార పార్టీ నేతలు. అయితే ఇలాగే వదిలేస్తే మ్యాటర్ చాలా దూరం వెళ్తుందనుకుంటున్నారు. అందుకే అన్నిటికీ ఒకేసారి చెక్ పెట్టేలా రంగం రెడీ చేశారంటున్నారు.నిజానికి ప్రధాన ప్రతిపక్ష నేత అంటే బాధ్యత బాగానే ఉంటుంది. సభలోపల, బయట చాలానే వర్క్ ఉంటుంది. ప్రజా సమస్యలను ప్రస్తావించడం, ప్రభుత్వ నిర్ణయాలపై సలహాలు, సూచనలు చేయడం ఇలాంటి పరిస్థితి. సీన్ కట్ చేస్తే ప్రధాన ప్రతిపక్ష నేత హోదాలో ఉన్న కేసీఆర్ మాత్రం మళ్లీ ఫాంహౌజ్ కే పరిమితం అవుతున్నారు. బయటకు రావడం లేదు. ఇటీవల అసెంబ్లీకి ఒక్కరోజు హాజరై వెళ్లిపోయారు. అనర్హత వేటు పడకుండా జస్ట్ అటెండెన్స్ వేయించుకున్నారన్న విమర్శలు కూడా వచ్చాయి. ఈ వ్యవహారంపై సీఎం రేవంత్ సభలో లేటెస్ట్ గా ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.శాసన సభ్యులు కూడా ప్రభుత్వ ఉద్యోగులేనని సుప్రీంకోర్టు చెప్పిన విషయాన్ని గుర్తు చేస్తూనే కేసీఆర్ అసెంబ్లీకి గత 15 నెలల్లో కేవలం రెండు రోజులే వచ్చి అటెండెన్స్ వేయించుని వెళ్లారన్నారు.ఎమ్మెల్యేగా, ప్రతిపక్ష నాయకుడిగా కేసీఆర్ 57 లక్షల 84 వేల 124 రూపాయలు జీతభత్యాలు తీసుకున్నారన్నారు. నియోజకవర్గ స్థాయిలో, రాష్ట్ర స్థాయిలో ఎక్కడా పర్యటనలకు కూడా వెళ్లలేదని, ప్రజా సమస్యలపై అసెంబ్లీలో మాట కూడా మాట్లాడలేదని గుర్తు చేశారు. రాజకీయాల్లో వర్క్ ఫ్రమ్ హోం, వర్క్ ఫ్రమ్ ఫామ్ హౌస్ వంటిది ఏమైనా ఉందా? అని కౌంటర్ ఇచ్చారు.నిజానికి కేసీఆర్ ను అసెంబ్లీకి రప్పించాలని హైకోర్టులో పిల్ కూడా దాఖలైంది. ప్రధాన ప్రతిపక్ష నేతగా బాధ్యతలకు దూరంగా ఉండడం కరెక్ట్ కాదని, ఆయన్ను సభకు వచ్చేలా చూడాలంటూ ఇటీవలే పిటిషన్ వేశారు. ఇంకోవైపు 15 నెలల నుంచి కేసీఆర్ కు ఇచ్చిన పదవిని సరిగ్గా నిర్వర్తించడం లేదని, ఇచ్చిన బాధ్యతను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమయ్యారని.. దాంతో ఇన్ని రోజులుగా ఆయనకు ఇచ్చిన జీతాలను రికవరీ చేయాలని కాంగ్రెస్ నేతలు స్పీకర్ ను కలిసి కంప్లైంట్ కూడా ఇచ్చారు.అప్పులు భారీగా చేస్తున్నారన్న ప్రచారాలకు సీఎం రేవంత్ ఘాటుగానే రియాక్షన్ ఇచ్చారు. ఖుల్లం ఖుల్లాగా క్లారిఫై చేశారు. అటు ప్రతిపక్ష నేత కేసీఆర్ లక్ష కోట్ల ఆస్తులపైనా కౌంటర్ ఇచ్చారు. మరి రెండ్రోజుల్లో సీఎం సభలో ఏం తేల్చబోతున్నారు? ఆస్తుల లెక్కల్ని డీకోడ్ చేస్తారా? సీఎం బయటపెట్టబోయే కేసీఆర్ పాపాల చిట్టా ఏంటి? బీఆర్ఎస్ ను కౌంటర్లకు ఫుల్ స్టాప్ ఎలా పెట్టించబోతున్నారన్నది ఇంట్రెస్టింగ్ గా మారింది.ప్రభుత్వం అడ్డగోలుగా అప్పులు చేస్తోందంటూ ప్రతిపక్షాలు తప్పుడు ప్రచారం చేస్తున్నాయని చెప్పిన సీఎం రేవంత్.. గత ప్రభుత్వం చేసిన అప్పులు, వాటికి చెల్లించిన వడ్డీలతో సహా లెక్కలు క్లియర్ కట్ గా చెప్పేశారు. 2023 డిసెంబర్ 1 నాటికి అప్పులు 6,69,257 కోట్ల అప్పులు, చెల్లించాల్సిన పెండింగ్ బిల్లులు 40,154 కోట్లు, ఇతర పెండింగ్ బిల్లులు 1,09,740 కోట్లు ఉన్నాయన్నారు. ఇవన్నీ కలిపితే మొత్తం అప్పులు 8,19,151 కోట్లు అయ్యాయన్నారు. ఇక తమ ప్రభుత్వం 1,53,359 కోట్ల అప్పులు చేసిందని, ఇందులో కేసీఆర్ చేసిపెట్టిన అప్పుకు 15 నెలల్లో చెల్లించింది 88,591 కోట్లు, వడ్డీలకు 64,768 వేల కోట్లు ఇచ్చామన్నారు. ఇవన్నీ పోతే తమ ప్రభుత్వం చేసిన అప్పు 4,682 కోట్లు మాత్రమే అని క్లారిఫికేషన్ ఇచ్చారు.సీఎం పదేపదే ఢిల్లీ వెళ్తున్నారంటూ బీఆర్ఎస్ ప్రచారం చేస్తోంది. వాటికి కూడా సీఎం గట్టిగానే కౌంటర్ ఇచ్చారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం 15 నెలల్లో 32 సార్లు ఢిల్లీకి వెళ్లి మూడుసార్లు ప్రధాన మంత్రిని కలవడాన్ని గుర్తు చేస్తున్నారు. అటు ఫామ్ హౌస్ లో క్యాప్సికం పండిస్తే ఎకరాకు కోటి రూపాయల ఆదాయం వస్తుంటే.. అదే ఫార్ములా రైతులు, యూత్ కు చెప్పాలని సవాల్ చేస్తున్నారు సీఎం.తెలంగాణ ఆదాయాన్ని పెంచి, ప్రజలకు పంచాలనే ఆలోచనతో ఉన్నామంటున్నారు సీఎంసో గ్రౌండ్ క్లియర్ గా ఉంది. మ్యాటర్ రెడీగా ఉంది. ఇప్పుడు వచ్చింది ఇంటర్వెల్ మాత్రమే. పిక్చర్ అబీ బాకీ హై అంటున్నారు సీఎం. కేసీఆర్ ఆస్తుల చిట్టాను బయటికి తెస్తారా? గత పదేళ్ల పాలనలో జరిగినవి మరింతగా సాక్షాలతో బయటపెడుతారా? మరి 19, 20 తేదీల్లో ఏం జరుగుతుందో చూడాలి.

# గంజాయితో ప్రయాణిస్తున్న ఇద్దరి అరెస్టు

**- వాహన తనిఖీల్లో పట్టుకున్న పోలీసులు**




**డిచ్పల్లి ( ప్రశ్న న్యూస్)** నిజామాబాద్ జిల్లా డిచ్పల్లి ఎస్సై ఎండి షరీఫ్ తన సిబ్బందితో పెట్రోలింగ్ చేస్తుండగా 10:30 గంటలకు సీఎంసి చౌరస్తా దగ్గర ఇద్దరు వ్యక్తుల తనిఖీ చేసి విచారణ చేయగా చిక్కలపల్లి శ్రీకాంత్ అతని దగ్గర 40 గ్రాముల గంజాయి దర్బాషి నరేష్ దగ్గర 40 గ్రాముల గంజాయి ఒక మోటార్ సైకిల్ ని స్వాధీనం చేసుకుని ఇద్దరిని విచారించగా వీరిద్దరూ నిజామాబాద్ దగ్గర్లో గల గుండారం గ్రామంలోని ఒక రైస్ మిల్ లో పనిచేసే బీహార్ కు చెందిన అరుణ్ సర్దార్ అనే వ్యక్తి దగ్గర నుంచి గంజాయి కొన్నారని తెలిపారు తర్వాత అరుణ్ కూడా పట్టుకొని విచారించగా అతని దగ్గర కూడా 60 గ్రాముల గంజాయి ఒక సెల్ ఫోన్ ను అతని దగ్గర నుంచి స్వాధీనం చేసుకోవడం జరిగింది. మొత్తంగా 140 గ్రాముల గంజాయిని మూడు సెల్ ఫోన్లు ఒక మోటార్ సైకిల్ ను స్వాధీనం చేసుకొని వారిపైన కేసు నమోదు చేయడం జరిగింది. గంజాయి తాగడం అమ్మడం చట్టరీత్యా నేరం కనుక ఎవరైనా గంజాయి అమ్మే వారి వివరాలు గంజాయి త్రాగే వారి వివరాలు తెలిసినచో పోలీసు వారికి సమాచారం ఇవ్వగలరని మనవి. ఇట్టి సమాచారం ఇచ్చిన వ్యక్తుల పేర్లు గోప్యాంగా ఉంచబడతాయని డిస్పల్లి ఎస్ఐ షరీఫ్ తెలిపారు.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588